News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 03 | సంచిక :43 | ఖమ్మం | బుధవారం, ఏప్రిల్ 2, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మార్పు అంటే.. రైతులకు కన్నీళ్లా?

- ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదు
- ప్రజలకు మనోధైర్యం ఇచ్చేలా పార్టీ రజతోత్సవ సభ
- భారాస నేతలకు అధినేత కేసీఆర్ దిశానిర్దేశం





'మార్పు రావాలి' అంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రచారం చేసి ప్రజలను మభ్యపెట్టిందని.. మార్పు అంటే రైతులకు కన్నీళ్లా? అని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని ఆవేదన వెలిబుచ్చారు. ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక చర్యలతో రైతులు వివిధవర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని పేర్కొన్నారు. భారాస రజతోత్సవ సభ కోసం ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని, వారికి మనోధైర్యం ఇచ్చేవిధంగా సభ ఉండాలని కేసీఆర్ తెలిపారు.

వివరాలు 2లో..



# క్షేత్రస్థాయిలో తనిఖీలు ఇసుక క్వారీలపై ఎక్కడ

- కానరాని అధికారుల జాడ
- ఫోన్ కాల్ కి సైతం అందుబాటులోకి రాని టి.జి.ఎం.డి.సి పి ఓ

- రోడ్డుకి ఇరువైపులా మృత్యువు రూపంలో పొంచి ఉన్న చొక్కాల ఇసుక లారీల పార్కింగ్
- "ప్రమాదపు అంచుల్లో ప్రయాణికుల ప్రాణాలు.!
- "ఇసుక లారీల అధిక వేగంతో జిల్లా వ్యాప్తంగా రోజుకు ఒక ప్రాణం పోతున్న పట్టింపు లేదు..?"
- "ఇసక రీచులలో పాతపాటే పాడేందుకు స్థానిక నేతలతో సన్నాహాలు సిద్ధం.! తమకేమీ పట్టలేదు అన్నట్టుగా ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికార యంత్రాంగం"
- "రాత్రివేళ లోడింగ్ చేస్తున్నారా.? డంపింగ్ చేస్తున్నారా.? సీఎం ఆదేశాలను సైతం పక్కదోవ పట్టిస్తున్న వైనం."
- "ఇంటి దొంగకే తాళాలు జారవిడిసిన ప్రస్తుత ప్రభుత్వం"
- "ఆ రెండు ఊర్లకు జరుగుతున్న గొడవలకు శాశ్వత సమాధానం లేదా.?"
- "పొద్దుపోతేనే అక్రమాలకు అదును, ఇసుక క్వారీలో లోడింగ్ సమయం ఎంతవరకు.?"
- "టిప్పర్లతో రాజ్యమేలుతున్నారన్న ఆరోపణ ఎంతవరకు వాస్తవం.?"
- సంఘటన స్థలంలో టీ.జి.ఎం.డి.సి సిబ్బంది ఉన్న ఫలితం సున్నా"

**ములుగు జిల్లా సీకే న్యూస్ ప్రతినిధి భార్గవ్:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటిదాకా ఎన్నడూ లేని విధంగా ఇసక క్వారీలలో జరుగుతున్నటువంటి అక్రమాల గూర్చి సంబంధిత అధికారులతో ప్రత్యేక కమిషన్ వేసి, ఇసుక రీచులలో జరిగిన కొన్ని కోట్ల రూపాయల కుంభకోణాన్ని బయటపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక రాష్ట్రంగా మెరుగుపరిచేందుకు తనదైన శైలిలో ప్రత్యేక మేనిఫెస్టోనీ తయారుచేసి ఇసుక క్వారీలపై ప్రత్యేక ఆదేశాలను అమలు చేస్తే' అది కాస్త, కొంతమంది సంబంధిత అధికారులు అక్రమ సంపాదనకు రుచిమరిగి ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి అక్రమార్కులకు ప్రభుత్వ ఆంక్షలను పట్టం కడుతున్నారు.. దానికి నిలువెత్తు నిదర్శనమే గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వంలో ములుగు జిల్లా అప్పటి కలెక్టర్ కృష్ణ ఆదిత్య లోడింగ్ ప్రాంతాలలో కచ్చితంగా నిఘా నేత్రాలు అనగా సిసి కెమెరాలు ఉండాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశిస్తే"

వివరాలు 2లో..



హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం...

# సీఎం ఆదేశాలతో విచారణ షురూ



- ఉచిత పాస్‌ల కోసం హెచ్‌సీఏ తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందన్న సన్‌రైజర్స్
- అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారంటూ ఆరోపణ
- ఎస్ఆర్‌హెచ్ ఆరోపణల నేపథ్యంలో సీఎం రేవంత్ విచారణకు ఆదేశం
- ఉప్పల్ స్టేడియంలో విచారణకు వెళ్లిన విజిలెన్స్ అధికారులు

వివరాలు 2లో..

# గత పాలకుల దుష్ప్రచారంతోనే భూ వివాదం



- ఆ 400 ఎకరాలు ప్రజల ఆస్తి
- హెచ్‌సీయూ నుంచి అంగుళం కూడా తీసుకోవడం లేదు
- ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి

"రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిపై వివాదం వెనుక గత పాలకుల దుష్ప్రచారం ఉంది. ఆ భూమి ప్రజలకు చెందిన రూ.వేల కోట్ల విలువైన ఆస్తి. దానిపై యాజమాన్య హక్కులను సాధించిన ప్రభుత్వాన్ని అభినందించాల్సింది పోయి సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తూ విద్యార్థులను రెచ్చగొడుతున్నారు. వర్సిటీ భూములను ప్రభుత్వం గుంజుకుంటోందని అవాస్తవాలను ప్రచారం చేస్తుండటాన్ని ఖండిస్తున్నాం" అని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి

వివరాలు 2లో..

# ఈ నెలాఖరు నాటికి బీజేపీకి కొత్త చీఫ్!



- ప్రస్తుతం పార్టీ అధ్యక్షుడుగా కొనసాగుతున్న జేపీ నడ్డా
- 2024 జూన్ తో ముగిసిన పదవీ కాలం
- సరైన వ్యక్తి ఎంపికకు బీజేపీ అగ్రనేతల ముమ్మర కసరత్తు

వివరాలు 2లో..

# సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే...

## అడుగు గడప దాటడం లేదు



- 'ఎక్స్' వేదికగా రుణమాఫీ, రైతు భరోసాలపై సీఎంను నిలదీసిన బీఆర్ఎస్ నేత
- మాటిచ్చి మోసం చేయడం సీఎంకు అలవాటుగా మారిందని విమర్శ
- సీఎం రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయన్న హరీశ్ రావు
- డేట్లు, డెడ్ లైన్లు మారుతున్నాయి తప్పితే రైతులకు ఇచ్చిన హామీలు మాత్రం నెరవేరడం లేదని ఫైర్

వివరాలు 2లో..

# పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

## నెరవేరుతున్న మంగళగిరి పేదల దశాబ్దాల కల



- ఎన్నికల్లో ఇచ్చిన ప్రధాన హామీ అమలు చేస్తున్న నారా లోకేశ్
- మంగళగిరిలో మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం
- మన ఇల్లు-మన లోకేశ్ పేరుతో పట్టాల పంపిణీ
- ఏప్రిల్ 3 నుంచి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం

వివరాలు 2లో..

# దిల్లీలో నేడు బీసీల మహాధర్నా



బీసీ సంక్షేమ సంఘం జాతీయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం దిల్లీ జంతర్‌మంతర్‌లో నిర్వహించనున్న 'బీసీల పోరు గర్జన' మహాధర్నాకు వివిధ పార్టీల బీసీ నాయకులు, రాష్ట్రం నలుమూలల నుంచి బీసీ సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున తరలివెళ్లారు.

వివరాలు 2లో..

నిడదవోలులో జనసేన వర్సెస్ వైసీపీ...

# తీవ్ర ఉత్కంఠ!

- నిడదవోలు మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సహా జనసేనలో చేరిన పలువురు కౌన్సిలర్లు
- ఎక్స్ అఫీషియో సభ్యులుగా పురందేశ్వరి, కందుల దుర్గేశ్, సోమ వీర్రాజు
- ఛైర్మన్ పదవి కోసం జనసేన, వైసీపీ మధ్య తీవ్ర పోటీ

వివరాలు 2లో..



# క్షేత్రస్థాయిలో తనిఖీలు ఇసుక క్వారీలపై ఎక్కడ

- మొదటి పేజి తరువాయి

ఆ మాటను అక్రమాలకు కొమ్ము కాసే కొంతమంది అధికారులు జిల్లా ఉన్నతాధికారి ఆదేశాలను సైతం పెడచెవిన పెట్టినందుకే" పుష్ప చిత్రాన్ని తలపించేలా లారీలో ఇసుక కింది భాగంలో లక్షల రూపాయలు విలువ చేసే కలపని అపహరించే ప్రయత్నం చేశారు.. గత ప్రభుత్వంలో ఇసుక క్వారీలలో కోట్ల రూపాయల కుంభకోణం జరిగిన మాట వాస్తవమే అయితే.?

అప్పటి ప్రభుత్వంలో లోడింగ్ సమయం దాదాపు 6 గంటల కాల వేదవి ఉంటేనే కోట్ల రూపాయలు దండుకున్నారు అని ప్రస్తుత పాలకులు పేర్కొంటున్నారు.. మరి ఇంటి దొంగ కే తాళాలు జారవిడిచారు అనే సామెత మాదిరిగా ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రాత్రి పగలు అనే తేడా లేకుండా.! ఇష్ట రాజ్యాంగ గోదావరి ఇసుకలో వీర విహారం చేస్తుంటే కోట్ల రూపాయలు మిగులుతాయా.! అనే సందేహం గిరిజన గూడాలలో శోచనీయంగా మారింది.. రాత్రి వేళ ఇసుక లోడింగ్ చేస్తున్నారో, ఇసుక డంపింగ్ చేస్తున్నారో, కూడా అర్థం కాని అయోమయ పరిస్థితిలో సొసైటీ సభ్యులు. అధికారులు అక్రమార్కులకి పట్టం కడుతున్నారు అనే దానికి నిత్యం వెంకటాపురం వాజేడు మండలాలలో ఇసుక రీచ్ లలో వెలుగు చూస్తున్న కథనాలే నిదర్శనం. తాను ఒకటి తలుస్తే దైవం మరొకటి జరిపింది. అనే విధంగా రాష్ట్ర సీఎం ఒక విధమైన ప్రత్యేక చట్టబద్ధమైన నిబంధనలను ప్రవేశపెడితే" ఇప్పటిదాకా ఆయా ప్రాంతాలలో సిసి కెమెరాలు అమర్చకపోవడం ప్రభుత్వ విజ్ఞతకే వదిలేయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. ఇంటికి దొంగను ఈశ్వరుడు కూడా పట్టలేడు అనే మాదిరిగా టీ.జీ.ఎం.డి.సి అధికారులు అందుబాటులో ఉన్న అక్రమాలు ఆగకపోవడంపై ముడుపులు అందే ఉంటాయి అనే ఊహాగానాలు ఆయా ప్రాంతాలలో అలుముకుంటున్నాయి. అమాయక గిరిజనులకి లేనిపోని మాయమాటలు చెబుతూ ఉపాధి కల్పించాల్సిన ఇసుక క్వారీ ప్రాంగణంలోకి కూడా వాళ్లను రానీయకపోగా. ఇసుక క్వారీలలో రోడ్లు బాలేదని, టీ.జీ.ఎం.డి.సి డేటా సాఫ్ట్వేర్ బాగా స్లోగా ఉండటం వలన డీడీలు సకాలంలో అందించలేకపోతున్నారని కారణంతో పొద్దు పోతే కానీ లోడింగ్ పనులు ప్రారంభించట్లేదు అలా చేయడం వల్ల ఇసుక క్వారీకి సంబంధించిన స్థానిక గ్రామస్తుల ఉపాధి పోవడంతో పాటు. రాత్రివేళ సమయంలో కాంట్రాక్టర్స్ లారీకి రెండు నుంచి మూడు వేల రూపాయలు దాకా పశువులకు పాల్పడుతున్నారని స్థానిక గ్రామస్తులు వారి ఆవేదనను వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు. సొసైటీ సభ్యుల ఆధ్వర్యంలో జరగాల్సిన లోడింగ్ కార్యక్రమాలు దాకా రెజీన్ కాంట్రాక్టర్ల కనుసైగల్లో జరుగుతున్నందువలన రైసింగ్ కాంట్రాక్టర్ కి సంబంధించిన సిబ్బంది రాత్రివేళ చేతివాటం మొదలుపెట్టారు అనే ఆరోపణలు వెంకటాపురం మండలం. చొక్కాల ఇసుక క్వారీలో వెలుగు చూస్తున్నాయి.. అంతేకాకుండా ఇసుక రీచులలో మండలంలోని బడ కాంట్రాక్టర్లతో క్వారీ యాజమాన్యం చేతులు కలిపి. అక్రమంగా వే బ్రిడ్జ్ సమీపంలోని ఇసుకను సైతం దొంగ డిడిలతో దాటిస్తున్నారు అనే ఆరోపణలు కూడా వెలువడుతున్నాయి.. రోజులు తరబడి దూర ప్రాంతాల నుంచి ఇసుకను డిడిల రూపంలో ఆన్లైన్లో బుకింగ్ చేసుకొని సంబంధిత క్వారీ వద్ద రోజులు తరబడి లారీలు పడిగాపులు కాస్తుంటే.! టిప్పర్లు మాత్రం రాగానే లోడ్ అవడం సొసైటీ సభ్యులతో పాటు, ఉపాధి నిమిత్తం ఎదురుచూసే గ్రామస్తుల్లో కూడా ప్రశ్నార్థకంగా మారింది.. ప్రభుత్వాన్ని ఘనపరిచే విధంగా కాకుండా ప్రభుత్వ ఆదేశాలను కొనసాగించే విధంగా, ఇకనైనా జిల్లా ఉన్నతాధికారి ఇలాంటి ఘటనలపై ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత శాఖను మరింత బలోపితం చేసి గిరిజన ఇసుక సొసైటీ సభ్యులకు న్యాయం చేకూర్చాలని కోరారు...

# దిల్లీలో నేడు బీసీల మహాధర్నా

- మొదటి పేజి తరువాయి

బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును.. పార్లమెంట్‌లోనూ ఆమోదించి అమలు చేయాలని.. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన చేయాలని, 33శాతం మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్‌కోటా కేటాయించాలనే ప్రధాన డిమాండ్లతో ఈ మహాధర్నా చేపడుతున్న విషయం తెలిసిందే. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరిగే ఈ ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలపడానికి సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం దిల్లీ వెళ్లారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, పలువురు ఎమ్మెల్యేలు, పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అంజన్‌కుమార్‌యాదవ్, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ.కోదండరాం, బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, పలువురు బీసీ నాయకులు, కార్యకర్తలు దిల్లీకి వెళ్లారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం తెలంగాణలో సమగ్ర కులగణన చేసి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ తెచ్చిన చరిత్రాత్మక బిల్లును ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే లక్ష్యంతో ధర్నాకు హాజరుకావాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే మహాధర్నాకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఇతర నేతలు హాజరవుతున్నారు. మహాధర్నా అనంతరం మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు... పలువురు కేంద్ర మంత్రులను, వివిధ జాతీయ పార్టీల నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు పార్లమెంట్‌లో ఆమోదానికి మద్దతు కోరనున్నారు. దిల్లీ వెళ్లేముందు శంషాబాద్ విమానాశ్రయంలో మంత్రులు పొన్నం, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ కోదండరాం తదితరులు

# గత పాలకుల దుష్ప్రచారంతోనే భూ వివాదం

- మొదటి పేజి తరువాయి

నవీన్ మిత్తల్, పీసీసీఎఫ్ డోబ్రియాల్ తదితరులతో కలిసి మంగళవారం సచివాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. వాస్తవాలేంటో రాష్ట్రానికి, దేశానికి తెలియజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.

**గత భారాస ప్రభుత్వం భూములపై గట్టిగా కొట్లాడలేదు: భట్టివిక్రమార్క**

హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్‌సీయూ) భూములను ప్రభుత్వం లాక్కుని అమ్ముకునే ప్రయత్నాలు చేస్తోందని కొన్ని పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క విమర్శించారు. "2004లో ఉమ్మడి ఏపీలో అప్పటి తెదేపా ప్రభుత్వం వర్సిటీ నుంచి 400 ఎకరాలు తీసుకుని ఐఎంజీ భారత స్పోర్ట్స్ అనే ప్రైవేటు సంస్థకు ఇచ్చింది. ఆ భూమికి బదులు 397 ఎకరాలను విశ్వవిద్యాలయానికి బదలాయించింది. తీసుకున్న భూమికి బదులు వేరే భూమి ఇస్తున్నట్లు ప్రభుత్వానికి, విశ్వవిద్యాలయ అధికారులకు మధ్య ఒప్పందం, పంచనామా కూడా పూర్తయింది. 400 ఎకరాలు బిల్లీరావు అనే వ్యక్తికి చెందిన సంస్థకు పోయాయి. ఆ తర్వాత 2006లో భూకేటాయింపును కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆ సంస్థ హైకోర్టులో రిట్ పిటిషన్ వేసింది. 2014 నుంచి 2023 వరకు తెలంగాణలో భారాస అధికారంలో ఉన్నా కేసుపై గట్టిగా కొట్లాడకపోగా గాలికి వదిలేసింది. రూ.వేల కోట్ల విలువైన భూమి వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో మంత్రివర్గం గట్టి నిర్ణయం తీసుకుంది. కోర్టులో కొట్లాడి హక్కులు సాధించుకున్నాం. ఈ భూములను అభివృద్ధి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కల్పనకు వినియోగమయ్యేలా ప్రభుత్వం చూస్తుంది తప్ప వేరే ఆలోచన లేదు" అని ఆయన స్పష్టం చేశారు.

# బర్డ్‌ఫ్లూ వైరస్‌తో రెండేళ్ల చిన్నారి మృతి

అమరావతి: బర్డ్‌ఫ్లూ (హెచ్5ఎన్1) వైరస్‌తో పల్నాడు జిల్లా నరసరావుపేటలో రెండేళ్ల చిన్నారి మరణించింది. పచ్చి కోడి మాంసం తినే అలవాటుతో పాటు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండటం చిన్నారి మరణానికి దారితీసిందని వైద్యులు గుర్తించారు. బర్డ్‌ఫ్లూ కారణంగానే చిన్నారి మరణించినట్లు భారత వైద్య పరిశోధన మండలి కూడా నిర్ధారించి, రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసింది. మార్చి 16న బాలిక చనిపోగా, వివిధ స్థాయిల్లో నమూనాలను పరీక్షించి అధికారికంగా ధ్రువీకరించారు. బర్డ్‌ఫ్లూ కారణంగా మనుషుల మరణం సంభవించడం రాష్ట్రంలో ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ అధికారులను అప్రమత్తం చేసింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సూచించింది. వివిధ దశల్లో పరీక్షలు: నరసరావుపేటకు చెందిన చిన్నారిని జ్వరం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ముక్కు కారడం, మూర్ఛ, విరేచనాలు, ఆహారం తినలేని పరిస్థితిలో మార్చి 4న మంగళగిరిలోని ఎయిమ్స్‌కు తీసుకొచ్చారు. అక్కడి వైద్యులు బాలికకు ఆక్సిజన్ సాయంతో చికిత్స అందించినా ఫలితం లేకపోయింది. మార్చి 16న మృతిచెందింది. అయితే, చికిత్స అందించే సమయంలో మార్చి 7న పాప గొంతు, ముక్కు నుంచి తీసిన స్వాబ్ నమూనాలను ఎయిమ్స్‌లోని వీఆర్‌డీఎల్‌లో పరీక్షించారు. ఇన్‌ఫ్లుయెంజా ఎ పాజిటివ్‌గా తేలింది. అనంతరం మరో నమూనాను 15న దిల్లీలో పరీక్షించారు. అక్కడ నివేదిక అనుమానాస్పదంగా రావడంతో అప్రమత్తమైన ఐసీఎంఆర్.. 24న స్వాబ్ నమూనాలను పుణెలోని ఎన్ఐవీ (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ)కి పంపించింది. అక్కడ హెచ్5ఎన్1 వైరస్‌గా నిర్ధారించారు.

**కుటుంబ సభ్యుల విచారణ:** వైద్యారోగ్య శాఖ అధికారులు తాజాగా చిన్నారి కుటుంబ సభ్యులను విచారించారు. పెంపుడు, వీధి కుక్కలతో బాలిక తరచూ ఆడుకునేదని వారు చెప్పారు. చిన్నారిలో ఫిబ్రవరి 28న జ్వర లక్షణాలు కన్పించగా, అంతకు రెండురోజుల ముందు పచ్చి కోడి మాంసం తిన్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లాలో ఎక్కడా బర్డ్‌ఫ్లూ వైరస్ వ్యాప్తి లేదని పశు సంవర్ధక శాఖ అధికారులు వివరించారు.

బాధిత కుటుంబం నివసించే ఇంటికి కిలోమీటరు దూరంలో ఒకరు మాంసం దుకాణం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. చిన్నారి ఇంటి సమీపంలో వైద్య ఆరోగ్యశాఖ జ్వర సర్వే చేసి, అనుమానిత లక్షణాలున్న వారెవరూ లేరని తేల్చింది. స్థానికంగా ఈ తరహా కేసులేవీ నమోదు కాలేదని ప్రభుత్వానికి నివేదించింది. వైద్యారోగ్య శాఖ నుంచి ప్రత్యేక అధికారి శ్యామల మంగళవారం నరసరావుపేటకు వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను, స్థానికులను విచారించారు.పాప అడిగితే ఒక ముక్క ఇచ్చాం: 'కోడి కూర కోసే సమయంలో పాప అడిగితే ఒక ముక్క ఇవ్వగా, తిన్నది. తర్వాతే జబ్బు పడింది. గతంలోనూ ఓసారి ఇలాగే ఇచ్చాం. ఉడికించిన మాంసం తిన్న మాకెవరికీ ఆరోగ్య సమస్యలు రాలేద'ని చిన్నారి తల్లి తెలిపారు.

# మార్పు అంటే.. రైతులకు కన్నీళ్లా?

- మొదటి పేజి తరువాయి

సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని, విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేయాలని, ఎవరికీ ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించనున్న పార్టీ రజతోత్సవ మహాసభ ఏర్పాట్లపై చర్చించేందుకు ఆ జిల్లా ముఖ్య నాయకులు మంగళవారం పార్టీ అధినేత కేసీఆర్‌తో ఎర్రవెల్లి నివాసంలో సమావేశమయ్యారు. వారికి దిశానిర్దేశం చేసిన కేసీఆర్.. ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి సుమారు 2-2.5 లక్షల మంది ప్రజలు హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దీనికి సంబంధించి నియోజకవర్గాల వారీగా బాధ్యతలను నేతలకు అప్పగించారు. జనగామ, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గాల బాధ్యతలను పల్లా రాజేశ్వర్‌రెడ్డికి.. పాలకుర్తి, వర్ధన్నపేటలను ఎర్రబెల్లి దయాకర్‌రావుకు.. వరంగల్ పశ్చిమను వినయభాస్కర్‌కు.. వరంగల్ తూర్పును నన్నపనేని నరేందర్, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిలకు.. భూపాలపల్లిని గండ్ర వెంకటరమణారెడ్డికి.. నర్సంపేట, ములుగు నియోజకవర్గాల బాధ్యతలను పెద్ది సుదర్శన్‌రెడ్డికి.. పరకాలను చల్లా ధర్మారెడ్డికి.. మహబూబాబాద్‌ను సత్యవతి రాథోడ్, శంకర్‌నాయక్‌కు.. డోర్నకల్‌ను రెడ్యానాయక్, మాలోత్ కవితలకు అప్పగించారు. జన సమీకరణపై ఇప్పటినుంచే దృష్టిపెట్టాలని, మండల, గ్రామ స్థాయుల్లో సమావేశాలు నిర్వహించాలని అధినేత సూచించారు. కనీసం రెండురోజులకో గ్రామం చొప్పున పర్యటించి, శ్రేణులను సమాయత్తం చేయాలని తెలిపారు. కరీంనగర్, సిద్దిపేట, నిజామాబాద్ జిల్లాల నుంచి ప్రజలు భారీగా తరలిరావడానికి ఎల్కతుర్తి సభాస్థలి అనుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ అనుబంధ సంఘాలను కూడా భాగస్వాములను చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ 15 నెలల పాలనపై పలు విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని ప్రభుత్వం అమలు చేయలేకపోయిందని, ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని కేసీఆర్ విమర్శించారు.

# ఈ నెలాఖరు నాటికి బీజేపీకి కొత్త చీఫ్!

భారతీయ జనతా పార్టీ (బీజేపీ)కి త్వరలో నూతన అధ్యక్షులు రానున్నారు. ఈ నెలాఖరు నాటికి నూతన అధ్యక్షుడి ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నిక దాదాపు పది నెలలుగా పెండింగ్‌లో ఉంది. పార్లమెంట్ సమావేశాలు ముగిసిన వెంటనే అధ్యక్షుడిని ఎన్నుకోవాలని బీజేపీ భావిస్తోంది. వాస్తవానికి మార్చి 15 నాటికి ఈ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉండగా, పార్లమెంట్ సమావేశాల కారణంగా మరోమారు వాయిదా పడింది.ఇప్పటికే 13 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు ముగించి 13 మంది రాష్ట్ర అధ్యక్షులను పార్టీ ప్రకటించింది. ఉత్తరప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, బెంగాల్ సహా మిగతా రాష్ట్రాలకు పార్టీ అధ్యక్షులను మరో వారం రోజుల్లో ప్రకటించే అవకాశముందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించాయి. పార్టీ నియమావళి ప్రకారం బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాలంటే 50 శాతం రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తి కావాలి. అంతకు ముందు బూత్, మండల, జిల్లా స్థాయి ఎన్నికలు జరగాలి. 2019 నుంచి జేపీ నడ్డా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. లోక్‌సభ ఎన్నికల కారణంగా ఆయన పదవీ కాలాన్ని 2024 జూన్ వరకు పొడిగించారు. ప్రస్తుతం ఆయన కేంద్ర మంత్రివర్గంలో ఉన్నారు. దీంతో జాతీయ అధ్యక్షుడి ఎన్నికను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని పార్టీ భావిస్తోంది. అయితే బీజేపీ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవడం అంత సులభం కాదు. అనేక సామాజిక, రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సి ఉన్నందున ఈ కీలక పదవికి సరైన వ్యక్తిని ఎంపిక చేసేందుకు బీజేపీ అగ్రనేతలు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు.

## హెచ్‌సీఏ, సన్‌రైజర్స్ వివాదం... సీఎం ఆదేశాలతో విచారణ షురూ

ఉచిత పాస్‌ల కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) తమను తీవ్ర ఒత్తిడికి గురి చేస్తోందని, అధ్యక్షుడు జగన్మోహనరావు పలుమార్లు బెదిరించారని సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) ఆరోపించిన విషయం తెలిసిందే. ఇలాగైతే తాము హైదరాబాద్ వదిలి వెళ్లిపోతామని సన్‌రైజర్స్ హెచ్చరించింది కూడా.

సన్‌రైజర్స్ ఆరోపణల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచారణకు ఆదేశించారు. సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని విజిలెన్స్ అధికారులను ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు విజిలెన్స్ అధికారులు ఈ వివాదంలో నిజనిజాలు రాబట్టేందుకు ఈరోజు ఉప్పల్ స్టేడియానికి వెళ్లారు. విజిలెన్స్ చీఫ్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో విచారణ కొనసాగుతోంది. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహనరావు, మైదానం సిబ్బందిని అధికారులు విచారిస్తున్నారు. టికెట్ల విక్రయం, పాస్‌ల జారీ తదితర విషయాలను అధికారులు వారిని అడిగి తెలుసుకుంటున్నారు. కాగా, గతంలోనూ హెచ్‌సీఏలో అక్రమాలు జరుగుతున్నాయంటూ భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఫిర్యాదు మేరకు ఉప్పల్ స్టేడియంలో తనిఖీలు జరిగిన విషయం తెలిసిందే.

## సన్న బియ్యం స్కీమ్ నిరుపేదల ఆత్మగౌరవ పథకం

- మొదటి పేజి తరువాయి

మంగళవారం (ఏప్రిల్ 1) కనగల్ మండలం జి .ఎడవల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రారంభించారు. అలాగే.. ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం

## నిడదవోలులో జనసేన వర్సెస్ వైసీపీ... తీవ్ర ఉత్కంఠ!

ఇప్పటికే పలు మున్సిపాలిటీలు వైసీపీ చేజారాయి. తాజాగా నిడదవోలు మున్సిపాలిటీ ఛైర్మన్ అంశం పొలిటికల్ హీట్ పెంచుతోంది. నిడదవోలు మున్సిపాలిటీ ఛైర్మన్ పీఠాన్ని దక్కించుకోవడానికి జనసేన, వైసీపీలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి.

2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నిడదవోలులోని మొత్తం 28 వార్డులకు గాను 27 చోట్ల వైసీపీ గెలుపొందింది. ఒక చోట టీడీపీ గెలిచింది. రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఛైర్మన్, వైస్ ఛైర్మన్ సహా ఏడుగురు కౌన్సిలర్లు జనసేనలో చేరారు. తాగాజా మరో ఇద్దరు కౌన్సిలర్లు కూడా జనసేనతో కలిశారు.

దీంతో, టీడీపీతో కలిసి జనసేన బలం 12కు పెరిగింది. వైసీపీ బలం 16కు తగ్గింది. జనసేనకు 12 మంది కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫీషియో సభ్యులుగా రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, నిడదవోలు ఎమ్మెల్యే, ఏపీ మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు ఓటు వేసే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఛైర్మన్ పదవికి జనసేన, వైసీపీ మధ్య తీవ్ర పోటీ నెలకొంది.

## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు...

- మొదటి పేజి తరువాయి

**నేటి నుంచి దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్**

దీపం-2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. నేటి నుంచి దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు.

**జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం**

జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. వాట్సాప్ ద్వారా కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించేలా వెసులుబాటు కల్పించామని అన్నారు. మొత్తం 16 వేల మంది రైతులు వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం సదుపాయాన్ని వినియోగించుకున్నారని మంత్రి వెల్లడించారు.

## సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే... అడుగు గడప దాటడం లేదు

:సీఎం రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియా వేదికగా బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కడం, మాటిచ్చి మోసం చేయడం, నాలుక మడతేయడం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందని దుయ్యబట్టారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా రుణమాఫీ, రైతు భరోసాలపై సీఎంను నిలదీస్తూ హరీశ్ రావు పోస్టు చేశారు. "మార్చి 31 కల్లా రైతు భరోసా డబ్బులు రైతులందరి ఖాతాల్లో వేస్తామని జనవరి 26న గొప్పగా ప్రకటించారు. మొన్నటి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనూ అదే ముచ్చట చెప్పారు. రేవంత్ రెడ్డి మాటలు ఘనంగా ఉంటే, చేతలు హీనంగా ఉన్నాయి. మాటలు కోటలు దాటితే అడుగు గడప దాటడం లేదు. ముఖ్యమంత్రి మాటలు నమ్మి ఉగాది వేళ ఆశగా ఎదురుచూసిన రైతులకు చేదు అనుభవమే ఎదురైంది. రైతులను ఇంకెన్ని సార్లు మోసం చేస్తావు రేవంత్ రెడ్డి..? దసరాకిస్తమన్నరు, ఇవ్వలేదు. సంక్రాంతికి ఇస్తమన్నరు, ఇవ్వలేదు... ఉగాదికి ఇస్తామని ఊరించారు. రైతుల్ని ఉసూరుమనిపించారు. కొత్త సంవత్సరం రైతులకు చేదు అనుభవాన్ని మిగుల్చింది ఈ రైతు వ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వం. కేసీఆర్ గారు నాట్ల సమయంలో రైతు బంధు ఇస్తే, రేవంత్ రెడ్డి కోతల సమయం వచ్చినా రైతు భరోసా ఇవ్వడం లేదు. మోసమే తన విధానంగా మార్చుకున్న రేవంత్ రెడ్డి రైతుల్ని అన్ని కోణాల్లో దగా చేస్తున్నడు. రుణమాఫీని దారుణ వంచనగా మార్చిండు.

## పేదరికం నిర్మూలన దిశగా మంత్రి లోకేశ్ అడుగులు...

నారా లోకేశ్ హామీ మేరకు మంగళగిరి పేద ప్రజల కల నెరవేరబోతోంది. సార్వత్రిక ఎన్నికల్లో ప్రచార సమయంలో నారా లోకేశ్ తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారికి శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేసి, మంగళగిరి పేద ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 91,413 ఓట్ల భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు ఆయనను గెలిపించారు. గెలిచిన మొదటి రోజు నుంచే లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నికల ముందు ఆయన ఇచ్చిన హామీల్లో ప్రధానమైంది ఇళ్ల పట్టాల సమస్య. ఎన్నో ఏళ్లుగా పేద ప్రజలు ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్నారు. వారంతా తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. మంగళగిరి శాసనసభ్యుడిగా నారా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు. గత పది నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణ దగ్గర నుంచి వివిధ శాఖలతో సమన్వయం, పేద ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ దశలను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకొని పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3 వేల ఇళ్ల పట్టాల పంపిణీకి రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇంటిని క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందజేయనున్నారు. ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో నారా లోకేశ్ అందజేయనున్నారు. ఆయన స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి మన ఇల్లు-మన లోకేశ్ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏప్రిల్ 4 నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ ను అనుకొని ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ ఇళ్ల పట్టాలు అందజేయనున్నారు.

## ఉచిత కూచిపూడి నృత్య శిక్షణా తరగతులు ప్రారంభం శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారి ఆధ్వర్యంలో



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 01 :** వేసవి సెలవుల్లో భాగంగా శ్రీ స్వామి వివేకానంద సంస్థ వారు కూచిపూడి అకాడమీ డాన్స్ టీచర్ ఆల్ . ఇంద్రాణి నరేంద్ర( లండన్) చేత, ఉచిత కూచిపూడి నృత్య శిక్షణ తరగతులను ప్రారంభించారు. వివేకానంద సంస్థ ట్యూషన్ విద్యార్థులు చాలా ఆసక్తిగా నృత్యాన్ని అభినయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 35 వ వార్డు కార్పొరేటర్,జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు విల్లూరి. భాస్కరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సంస్థ వారు నిర్వహిస్తున్న నిత్య అన్నదానాలు, వేసవిలో సాంప్రదాయ కళల్లో భాగంగా ప్రత్యేక ఉచిత కూచిపూడి శిక్షణ తరగతుల ప్రారంభించిన సంస్థ వారిని అభినందించారు. ఈ సందర్భంగా టీచర్ ఇంద్రాణి మాట్లాడుతూ, కూచిపూడి అంటే శాస్త్రీయ నృత్యం అని, మన ఆంధ్ర రాష్ట్రానికి కూచిపూడి నృత్యం ప్రత్యేకత అని, ఏకాగ్రతతో భక్తిశ్రద్ధలతో నృత్యాన్ని నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు, మహిళ సభ్యులు ఉమాదేవి, కనకమహాలక్ష్మి పాల్గొన్నారు.

## విల్లూరి కి డాక్టరేట్ బహుకరణ



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) ఏప్రిల్ 01 :** గాడ్సన్ హెూలీ స్పిరిట్ తిలాజికల్ వారి డేసిపిరింగ్ తీలాజికల్ యూనివర్సిటీ ఫ్రమ్ టెక్సాస్ యూఎస్ఏ వారు విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు కార్పొరేటర్ జీవీఎంసీ మరియు స్టాండింగ్ కమిటీ మెంబర్ సేవా కార్యక్రమాలను ఆధారముగా చేసుకుని ఆయనకి విల్లూరి కి
గౌరవ డాక్టరేట్ బహుకరణ చేయడం జరిగినది యూనివర్సిటీ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు ప్రజలకు ఇంకా ఎన్నో అందించాలని ఈ డాక్టర్ ట్ ద్వారా మీ గౌరవాన్ని పెంపొందించుకునే సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని డేస్ప్రింగ్ యూనివర్సిటీ వారు చెప్పడం జరిగినది అలాగే డాక్టర్ విల్లూరి భాస్కరరావు మాట్లాడుతూ ఈ సేవా కార్యక్రమాలను బేస్ చేసుకుని వచ్చిన ఈ యొక్క గౌరవ డాక్టరేట్ ని ఎట్టి పరిస్థితులను దుర్వినియోగం పరుచుకోనని అలాగే ఈ డాక్టర్ ద్వారా ఇంకా ప్రజా సేవా కార్యక్రమాలు ఎన్నో ఇంకా ఎన్నెన్నో నిస్వార్థంగా ప్రజలకు సేవలు అందిస్తానని ఈ గౌరవ డాక్టరేట్ ని కూడా ప్రజా సేవా కార్యక్రమాలు చేసే తరుణంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన వార్డు కార్యకర్తలకు నాయకులకు మరియు సేవకులకు ప్రజలకు అంకితం చేస్తున్నానని తెలియజేయడం జరిగినది కార్యక్రమంలో 35 వ వార్డు టీడీపీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగినది.

## సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకం

- పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలి
- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఐటిపాముల రవీందర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 1:** వలిగొండ మండల కేంద్రంలో ఐటిపాముల రవీందర్ మీడియాతో మాట్లాడుతూ.

సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకామని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహయంలో
పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ లో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్నారని తెలిపారు మరియు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. బడ్జెట్రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు.సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు.సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని, బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉపయోగపడతాయని మీడియాతో మాట్లాడినారు .

# రేషన్ దుకాణంలో ఉచిత సన్న బియ్యం ప్రారంభం, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**ఏప్రిల్ 01 ( సీ కే న్యూస్) చేగుంట** :తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున ఉచిత సన్న బియ్యం పథకం మంగళ వారం నాడు తొగుట మండలం కాన్గల్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిలి ప్రారంభోత్సవం చేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.

నేడు ఈ ప్రజాస్వామ్య బద్ధంగా జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలనల్లో చూస్తున్నాము.సీఎం రేవంత్ రెడ్డి నేడు అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి పేదోని కడుపు నింపుతుండు. శ్రీమంతుడు తినే సన్నబియ్యం బువ్వను నేటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని పేద వర్గాలకు తినిపిస్తుండు..ఇది ప్రజలకు ఒక గొప్ప సంక్షేమం, నలుగురిలో గౌరవంగా ఉండాలి అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి మరొకసారి చూపిస్తున్నారు. నేటి నుండి రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల రేషన్ కార్డు ఉన్నవాళ్లు అందరూ ఈ సన్న బియ్యం పొందబోతున్నారు.గత ప్రభుత్వంలో ఇస్తున్న దొడ్డు బియాన్ని రేషన్ షాప్ ల వారితో అక్రమంగా కిలో పది రూపాయలకు కొనుగోలు చేసి ఆ బియ్యాన్ని మిల్లర్ల మాఫియా రీసైకిలింగ్ చేసి ప్రభుత్వానికి కిలో 40 రూపాయలకు అమ్మి వాటితో కోట్లకు పడిగెత్తారు... అప్పటి ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మకై కోట్లను దోచుకున్నారు.దోచి పెట్టారు. పేదోనికి నాలుగు మెతుకులు పెట్టలేకపోయారని భావించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొని మిల్లర్ల దోపిడీపై ఉక్కు పాదం మోపింది.దాని ద్వారా తెలంగాణలోని తెల్ల రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికి ఆరు కిల్లొల సన్నబియాని ఉచితంగా పంపిణీ చేస్తుంది. మొత్తానికి శ్రీమంతుడు తినే బువ్వను పేదోనికి తినిపిస్తుంది సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం.
ఈ కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...








## పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలి



**వలిగొండ మండలం మాజీ జెడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి.**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 1:** వలిగొండ మండల కేంద్రంలో వాకిటి పద్మ అనంతరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.

సన్న బియ్యం పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకమని,చరిత్రలో నిలిచిపోయే పథకామని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహయంలో
పేదలు సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం 10 ఏళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తమ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులకు 20 లక్షల మందిని రేషన్ కార్డులలో పేర్లు చేర్పించడం జరిగిందన్నారు. 3 కోట్ల పది లక్షల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ లో రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనున్నారని తెలిపారు, 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు ఇవ్వనున్నామని చెప్పారు. ఉచిత బస్సు, రైతు బీమా, రైతు భరోసా, ఎల్పిజి కనెక్షన్ లను తమ ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 4000 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. బడ్జెట్రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం అనే మరో అద్భుత పథకం తీసుకువచ్చిందని , ఈ పథకం కింద స్వయం ఉపాధి పొందేందుకు ఏప్రిల్ 14 వరకు ప్రభుత్వం గడువు పొడిగించిందని ఒక్కొక్కరికి నాలుగు లక్షల రూపాయల వరకు స్వయం ఉపాధి పొందేందుకు అవకాశం ఉందని, అందువలన నిరుద్యోగ యువతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

రాష్ట్రప్రభుత్వం సన్నధాన్యాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గ్రేడ్ ఏ ధాన్యాన్ని 2320 రూపాయలు క్వింటాలకు చెల్లించి కొంటున్నదని, అలాగే 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని తెలిపారు.సన్న బియ్యం ఉత్పాదన తక్కువగా ఉన్నప్పటికీ రైతులు సన్న ధాన్యం ఎక్కువగా పండించినప్పుడే సన్న బియ్యం పంపిణీకి అవకాశం ఉంటుందని తెలిపారు.సన్న బియ్యం వల్ల వివిధ రకాల లాభాలు ఉన్నాయని, బ్లడ్ షుగర్ లెవెల్స్ నార్మల్ స్థాయికి తీసుకురావచ్చని, అలాగే సులభంగా జీర్ణం అయ్యేందుకు సన్న బియ్యం ఉపయోగపడతాయని మీడియాతో మాట్లాడినారు .

## హెచ్ సి యు యూనివర్సిటీ భూములు అమ్మడం సరైనది కాదు.

**వలిగొండ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ .**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 1.** మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మీడియాతో మాట్లాడుతూ.

పాలన చేతకాక ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం. ఈ రేవంత్ రెడ్డి సర్కార్కు పాలించడం చేతగాక ప్రభుత్వ ఆస్తులైనటువంటి యూనివర్సిటీల భూములు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను అమ్మకానికి పెట్టి ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వారికి ధారాధత్వం చేయడం కోసం హైదరాబాదులోని హెచ్ సి యు యూనివర్సిటీ 400 ఎకరాల భూములను అమ్మకానికి పెట్టిందే కాక, నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, బిజెపి ఎమ్మెల్యేలను, బీజేవైఎం నాయకులను అక్రమంగా అరెస్టు జరిగింది. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీలో ఒక మాట, రాష్ట్రంలో మరో మాట మాట్లాడడం ఈ కాంగ్రెస్ ద్వంద్వ విధానాలకు నిదర్శనం అని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు శ్రీ బోల్ల సుదర్శన్ గారు వెల్లడించడం జరిగింది. రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ఈ నిరంకుశ కాంగ్రెస్ ప్రభుత్వం పైన దాని విధానాల పైన గ్రామ గ్రామాన ప్రజలను చైతన్యవంతులు గా చేయడం జరిగిందని మీడియా ద్వారా మాట్లాడి.



## పాలన చేతకాక ప్రభుత్వ భూములు అమ్ముకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం .

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు మంద నరసింహ ముదిరాజ్ సంఘం గ్రామం.



**సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 1.**సంగం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.

పాలన చేతకాక ప్రభుత్వ భూములు అమ్మకానికి పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం అని . ఈ రేవంత్ రెడ్డి సర్కార్కు పాలించడం చేతగాక ప్రభుత్వ ఆస్తులైనటువంటి యూనివర్సిటీల భూములు, ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను అమ్మకానికి పెట్టి ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వారికి ధారాధత్వం చేయడం కోసం హైదరాబాదులోని హెచ్ సి యు యూనివర్సిటీ 400 ఎకరాల భూములను అమ్మకానికి పెట్టిందే కాక, నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, బిజెపి ఎమ్మెల్యేలను, బీజేవైఎం నాయకులను అక్రమంగా అరెస్టు జరిగింద నీ . ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ఢిల్లీలో ఒక మాట, రాష్ట్రంలో మరో మాట మాట్లాడడం ఈ కాంగ్రెస్ ద్వంద్వ విధానాలకు నిదర్శనం అని అన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,( వెంకటేష్)ఏప్రిల్ 01,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్నబియ్యం పథకాన్ని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ షాప్ నెంబర్ 45 , ఇల్లందు మండలం బాలాజీ నగర్ షాప్ నెంబర్ వన్ నందు మంగళ వారం శాసనసభ్యులు కోరం కనకయ్య ప్రారంభించి సన్న బియ్యం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశం సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే అన్నారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రేషన్ కార్డులపై సన్న బియ్యం ఇస్తామని ప్రకటనలకే పరిమితమైతే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 15 నెలలలోనే ఆచరణలో చేసి చూపిస్తుందని పేర్కొన్నారు ప్రస్తుతం దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై రూ2858 కోట్ల అదనపు భారం పడుతుంది ఎంత భారం అయినా ప్రజల కోసమే ఈ ప్రభుత్వమని తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హత గల కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడిందని తెలిపారు సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు లేకుండా చూసుకోవాలని అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో ఇల్లందు ఆర్ ఐ ముత్తయ్య, ఆర్ ఐ(సీస్) సోయం రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ సర్పంచ్ పాయం స్వాతి, మండల అధ్యక్షులు పులి సైదులు, రేషన్ డీలర్ శబరిష్, పి.ఈ.ఎస్.ఏ ఉపాధ్యక్షులు ఉపాయం ఆంజనేయులు, రేషన్ డీలర్స్ జిల్లా అధ్యక్షుడు వూకే శేఖర్ రావు, రేషన్ డీలర్స్ , వెంకటేశం, రవి, రామ , హేమచందర్ , నియోజకవర్గ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, బోలా సూర్యం, చిల్లా శ్రీనివాస్, కాకాటి భార్గవ్, పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, ఉల్లింగ సతీష్, మాజీ కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, సైదా మియా, లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.





# గోపిశెట్టి సుస్మితకు అసిస్టెంట్ కలెక్టర్ ఉద్యోగం రావటం సంతోషకరం..



● కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు..

**తల్లాడ ఏప్రిల్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మితకు అసిస్టెంట్ కలెక్టర్ లాంటి గ్రూప్ వన్ ఉద్యోగం రావడంతో సంతోషకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సుస్మితాను ఆమె తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వరావు, విజయమ్మలతో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కఠోర శ్రమతో చిన్ననాటి నుండి కష్టపడి ఈ స్థాయికి రావడం అభినందనీయం అన్నారు. అనంతరం స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, గోవింద్ సురేష్, వేమిశెట్టి నాగన్న, దగ్గుల నాగిరెడ్డి, ఎర్రి నరసింహారావు, తదితరులు ఉన్నారు.

# భద్రాచలంలో హీరో రోషన్ సందడి

శుభాకాంక్షలు తెలిపిన పలువురు ప్రముఖులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 01,** కోర్ట్ సినిమా హీరో రోషన్ మంగళవారం పట్టణంలో ని ప్రముఖ కాంట్రాక్టర్ అలీం ఖాన్ నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా జావేద్ ఖాన్ హీరో రోషన్ కి ప్రత్యేక సత్కారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రముఖులు విచ్చేశారు. కోర్టు సినిమా 50 కోట్లు పైగా వసూలు సాధించి ఘనవిజయం సాధించడంతో హీరో రోషన్ చేతుల మీదుగా కేక్ కట్ చెప్పించారు. అనంతరం అలీమ్ ఖాన్ కుటుంబ సభ్యులు శాలువతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం హీరో రోషన్ కి చిన్నతనంలో నృత్యంలో ఓనమాలు నేర్పించిన కొరియోగ్రాఫర్ తమ్మల రాజేష్ కలిసి చిన్ననాటి విషయాలను నెమరు వేసుకున్నారు. అనంతరం జ్ఞాపికను అందజేసి కోర్టు సినిమా హిట్ అవ్వడంతో శుభాకాంక్షలు తెలిపారు.

# సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే తెల్లం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 01,** భద్రాచలం మండలంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో సన్నబియ్యం పథకం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి పేద ప్రజలకు పోష్టకాహారం అందించాలని ఉద్దేశంతో ఈరోజు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు సన్నం బియ్యం పంపిణీ ప్రారంభించారు.

ఇది పేద ప్రజల ప్రభుత్వం అని మరో మారు నిరూపించారు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలకు ఖమ్మం ఎంపీ కి ఆహ్వానం

- ఎంపీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు ఆహ్వాన పత్రం అందజేత



**సి కె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం:** శ్రీ సీతారామ చంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవ సందర్భంగా.. పొంగులేటి యువసేన కమిటీ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి మండలం జీళ్ళ చెరువులో ఈనెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలకు.. విచ్చేయాల్సిందిగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి గారి క్యాంప్ కార్యాలయంలో.. నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆహ్వాన పత్రం అందజేశారు. ఎంపీ గారు.. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో ఉండడంతో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ కు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి గారి దృష్టికి.. ఈ విషయాన్ని తీసుకెళ్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో.. టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, నాయకులు పాపా నాయక్, పొంగులేటి యువసేన కమిటీ, కబడ్డీ పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

# చింతా రాహుల్ కు అభినందనలు తెలిపిన కేతేపల్లి ....





- ఆరు సంవత్సరాల కష్టానికి దక్కిన గౌరవమని కితాబు ...
- యువతకు స్ఫూర్తి. నీ విజయం...
- ఆర్యవైశ్య సంఘం నాయకులు కేతేపల్లి భాస్కరరావు ప్రశంస ...

**తల్లాడ ఏప్రిల్ 01, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ...** తల్లాడ మండల కేంద్రానికి చెందిన చింతా రాహుల్ ఇటీవల యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్ 1 ఫలితాలలో మంచి ర్యాంకు సాధించి ప్రభుత్వ సర్వీస్ కు ఎంపికైన సందర్భంగా తల్లాడ మేజర్ గ్రామపంచాయతీకి చెందిన ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కరరావు ఒక ప్రకటన లో శుభాకాంక్షలు తెలియజేశారు.రాహుల్ చిన్ననాటి నుండి కష్టపడే స్వభావం కలిగిన వ్యక్తినీ, కష్టపడే వారికి విజయం ఎప్పుడూ దాసోహమే అవుతుందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా మండలంలో వివిధ ప్రాంతాలలో ఉన్నత విద్యనభ్యసిస్తున్న యువతి యువకులు రాహుల్ ను ఆదర్శంగా తీసుకొని మంచి విజయాలు సాధించి ఉన్నత సర్వీసులకు ఎంపికై పేద ప్రజలకు సేవ చేయాలని,అటువంటి స్ఫూర్తి మీలో బలంగా రావాలని ఈ సందర్భంగా యువతీ యువకులకు ఆయన పిలుపునిచ్చారు.

# హెచ్ సి యు యూనివర్సిటీ భూముల పరిరక్షణకై ఆత్మకూర్ ఎం మండలంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

భారత జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో




**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** ఆత్మకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారత జనతా పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ అధ్యక్షతన

%ఎజఖ% యూనివర్సిటీలో జరుగుతున్న దుర్మార్గాన్ని ప్రశ్నిస్తున్న బిజెపి బీజేవైఎం ముందస్తు అరెస్ట్ చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం

%ఎజఖ% భూముల పరిరక్షణకై బయలుదేరిన బీజేపి, బీజేవైఎం నాయకులను పోలీసులతో అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆత్మకూరు మండలంలో ఆత్మకూర్ మండల కేంద్రాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల ఉపాధ్యక్షులు సాయి రెడ్డి చంద్రారెడ్డి భూత అధ్యక్షులు లోడి వెంకటయ్య యాస వెంకట్ రెడ్డి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శబ్బవిస్ నరసింహారావు బిజెపి నాయకులు బోడ స్వామి గడ్డం స్వామి పరకాల రాంబాబు ఎలిమినేటి రమేష్ బీజేవైఎం నాయకులు బొజ్జ పవన్ తదితరులు పాల్గొన్నారు

# గ్రూపు1 ఉద్యోగి సుస్మితకు అభినందనలు తెలిపిన అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు..



**తల్లాడ ఏప్రిల్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ పట్టణానికి చెందిన గోపిశెట్టి సుస్మిత గ్రూప్ 1 ఉద్యోగం రావడం పట్ల తల్లాడ మండలంలోని అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు. మంగళవారం తల్లాడలో ఆమె స్వగృహంలో శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు తుమ్మలపల్లి రమేష్, మారెళ్ల మల్లికార్జున రావు మాట్లాడుతూ కష్టపడి చదివి ఉద్యోగం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవటం అభినందనీయమన్నారు. గోపి శెట్టి వెంకటేశ్వరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటయ్య చీకటి వెంకటేశ్వరరావు, దగ్గుల నాగిరెడ్డి, ఎర్రి నరసింహారావు, కస్తూరి రాజు, తదితరులు ఉన్నారు.

# విశ్వాసంతో ప్రయత్నిస్తే విజయాలు సొంతమే...

సుస్మితా ను సన్మానించిన తల్లాడ మండలం ఆర్యవైశ్య సంఘం నాయకులు



**తల్లాడ ..ఏప్రిల్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** ఇటీవల విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాలలో విజయం సాధించి అత్యున్నతమైన ర్యాంక్ సంపాదించి,ఉన్నతమైన సర్వీస్ కు ఎంపిక కానున్న సందర్భంగా మంగళవారం సుష్మిత ఇంటి దగ్గర వారి తల్లిదండ్రులతో కలిసి ఆర్యవైశ్య సంఘం నాయకులు శాలువాలతో ఆమెకు ఘన సత్కారం చేశారు..

కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సుస్మిత చిన్నతనం నుండి చదువుపై మక్కువ చూపుతో ఏకాగ్రతతో కృషి,పట్టుదలతో శ్రమించి చదివి,నేడు దేశంలో అత్యున్నతమైన సర్వీస్ కు ఎంపిక కావడానికి దోహదం చేసిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.కూతుర్ని ప్రయోజకురాలను చేసిన తల్లిదండ్రులను ఈ సందర్భంగా వారు అభినందించారు.

అనంతరం సన్మాన గ్రహీత మాట్లాడుతూ శ్రమ నీ ఆయుధం అయితే విజయం నీ బానిస అవుతుందన్న చందంగా,నా శ్రమలో నా తల్లిదండ్రుల సహకారం నేను ఎన్నటికీ మరిచిపోలేనని, నా విజయం వెనుక ఉన్న ప్రతి అడుగులో నా తల్లిదండ్రుల పూర్తి సహకారం ఉందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.నాకు సాధ్యమైనంత మేర పేద ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో నేనుంటానని, అదే మా నాన్నగారి ఆకాంక్ష అని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు..

ఈ కార్యక్రమంలో నంబూరి మోహనరావు,జవ్వాజి నాగేశ్వరరావు,వేమిశెట్టి జగదీష్,మిట్టపల్లి కృష్ణ, బొజ్జ నరసింహారావు, అనుమోలు సర్వేశ్వరరావు,జవ్వాజి నగేష్,నంబూరి కనకయ్య, రామారావు,బాబు, పసుమర్తి మురళి,సతీష్, వేమిశెట్టి సంతోష్, పసుమర్తి కాశి,మణికంఠ, చైతన్య తదితరులు ఉన్నారు..

# గ్రూపు1 ఉద్యోగం సాధించిన రాహుల్, సుస్మితాలను సన్మానించిన బీజేపీ మండల అధ్యక్షులు చల్లా నాగులు..





**తల్లాడ ఏప్రిల్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన తల్లాడకు చెందిన వారిని తల్లాడ మండల బీజేపీ అధ్యక్షులు చల్లా నాగులు ఆధ్వర్యంలో మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా గోపిశెట్టి సుస్మిత, చింతా రాహుల్ ను ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా చల్లా నాగులు మాట్లాడుతూ కృషి, పట్టుదల, కఠోరశ్రమ ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు. ప్రతి ఒక్కరూ వీరిని స్ఫూర్తిగా తీసుకొని యువత ఉద్యోగాల్లో కష్టపడి చదవాలని సూచించారు. తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకొచ్చిన వారిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బాలాజీ నాయక్, రాయల రమేష్, ఉద్దగిరి రామారావు, గొల్లమందల నరేష్, చౌడ నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు దగ్గుల నాగిరెడ్డి, తుమ్మలపల్లి రమేష్, షేక్. యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ప్రసన్న ను ఆశీర్వదించిన తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్



**తల్లాడ, ఏప్రిల్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడ మండలం ముద్దునూరు గ్రామస్తులు ఇమ్మడి నాగేంద్రబాబు రుక్మిణి దంపతుల కుమార్తె ప్రసన్న అన్నప్రాసన వేడుక ముద్దునూరు లో వారి స్వగృహం నందు ఉప్పలమ్మ ఎల్లమ్మ తల్లి సన్నిధిలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ హాజరై చిన్నారిని అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, భూక్య అంజయ్య, వారాల అజయ్, ఇమ్మడి రామకృష్ణ, భూతం కృష్ణార్జునరావ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్,,,



**తల్లాడ ఏప్రిల్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:**రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.
నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు.
చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.
వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.
ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేయాలని అన్నారు.
లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# గోపిశెట్టి సుస్మితాను సన్మానించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, దార శ్రీనివాసరావు.



**తల్లాడ, ఏప్రిల్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** తల్లాడకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయమ్మ దంపతుల కుమార్తె సుస్మిత ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన గ్రూపు 1 ఫలితాల్లో ఉద్యోగం సాధించింది. మంగళవారం ఉద్యోగం సాధించిన సుస్మితాను తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, దార శ్రీనివాసరావు శాలువాలతో సన్మానించి సుస్మితకు ఉద్యోగం వచ్చిన సందర్భంగా ఆమెకు మర్యాదపూర్వకంగా స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు వారు ప్రత్యేక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘము నాయకులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్)ఏప్రిల్ 01,** టేకులపల్లి నుంచి బోడు వెళ్లే మార్గంలోని రేగులతండా-దాసుతండ బీటీ రోడ్డు విస్తరణ పనులను మంగళవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఏడాదిన్నర కాలంగా నిర్మాణంలో ఉన్న రేగులతండ-దాసుతండా బీటీ వేయాలని పలుమార్లు రహదారిపై బైఠాయించి ఆందోళనలు చేశారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రత్యేక చొరవ తీసుకుని నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్యా నాయక్, సొసైటీ డైరెక్టర్ బాలాజీ నాయక్, తండా నాయకులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలి.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), ఏప్రిల్ 01,** శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవమునకు విచ్చేసే ప్రముఖులకు, భక్తులకు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరు ఇబ్బందులు పడకుండ మొట్ట మొదటిసారిగా ఫాగ్ మీస్ట్ ఏర్పాటు చేసి స్వామివారి కల్యాణాన్ని కనులారా వీక్షించే విధంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని కళ్యాణాన్ని తిలకించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.
మంగళవారం భద్రాచలంలోని స్వామి వారి కళ్యాణం జరుగు మిథిలా స్టేడియంలో కళ్యాణం కొరకు జరుగుతున్న ఏర్పాట్లను ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్ తో కలిసి ఆయన పరిశీలించారు. వివిఐపీలు, వీఐపీలు మరియు భక్తులు కూర్చొని స్వామి వారి కళ్యాణం అందరికీ కనిపించేలా తిలకించే విధంగా ప్రదేశాలను సెక్టార్లవారీగా ఏ విధంగా ఏర్పాట్లు చేయాలో అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాలకు వి వి ఐ పి, విఐపి లతోపాటు దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున వేసవికాలంలో భక్తులు ఇబ్బందులు పడకుండా ప్రశాంతంగా కళ్యాణం, పట్టాభిషేకం వీక్షించడానికి మిథిలా స్టేడియం లోని సౌకర్యాలు ఈనెల 5వ తారీఖు వరకు పూర్తి పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని, భక్తులకు మంచినీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ మరియు వై టి సి, స్వచ్ఛంద సంస్థల ద్వారా భద్రాచలంలోని స్వామివారి కల్యాణ మండపంతో పాటు ముఖ్య కూడళ్ళలో వాలంటీర్స్ ద్వారా అందించడానికి ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేశామని, భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేశామని, వచ్చే భక్తులు భద్రాచలం పట్టణాన్ని కలుషితం చేయకుండా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకొని ఎక్కువ శాతం పేపర్ బ్యాగులను ఉపయోగించాలని, శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, భద్రాచలం పట్టణంలో మరియు గోదావరి ఘాటు దగ్గర, టౌన్ పాయింట్లలో టాయిలెట్లు ఏర్పాటు చేశామని, భక్తులు సెద తీరడానికి అన్నిచోట్ల టెంట్లు, చలువ పందిళ్లు నిర్మాణం చేపట్టామని, భక్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ పడవేయకుండా గ్రామ పంచాయతీ ద్వారా డస్ట్ బిన్లు ఏర్పాటు చేశామని, పంచాయతీ సిబ్బంది చెత్తను ఎప్పటికప్పుడు తొలగించేలా అన్నిచోట్ల సిబ్బందిని అందుబాటులో ఉంచామని అన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎవరికి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నందున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించి దర్శనాన్ని చేసుకొని తీర్థ ప్రసాదాలు అందుకొని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేరుకునే విధంగా అధికారులందరూ మీకు సహాయ సహకారాలు అందిస్తారని, భక్తులు కూడా తొందరపడకుండా అధికారుల సూచనలు పాటించి వారికి సహకరించాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, దేవస్థానం ఈవో రమాదేవి,తాసిల్దార్ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డీఈ బ్రహ్మయ్య, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏవో గన్యా, మరియు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయాలనే ఆలోచన వెనక్కి తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేయటం దుర్మార్గపు చర్య
- నిర్బంధాన్ని ప్రయోగిస్తూ హక్కులు హరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- మా పాలనలో నిర్బంధాలు ఉండవని ప్రగతి భవన్ కంచెలు తీసివేసి ఇప్పుడు ప్రజల మీదనే నిర్బంధాన్ని ప్రయోగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- తక్షణమే అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి
- 400 ఎకరాల భూమిని యూనివర్శిటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలి
- ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్




**సి కె న్యూస్ ప్రతినిధి:**భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం నగర కేంద్రంలోని నిర్మల్ హృదయ్ స్కూల్ వద్ద రాష్ట్ర ప్రభుత్వం డిస్టి బొమ్మను దగ్నం చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఏకరాల భూములను వేలం వేయాలని తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర శాసనసభలో సి.ఎం.తప్పుడు ప్రచారం చేశారు. కార్పోరేట్ శక్తులకు భూములను అమ్మిన రాష్ట్ర ప్రభుత్వం హెచ్.సి.యు. భూములను అమ్మేందుకు అక్కడ అడవులను చదును చేయాలనే పేరుతో బుల్డోజర్, జెసిబిలను దింపి చెట్లను తొలగించే కార్యక్రమం చేపట్టింది. జెసిబిలను అడ్డుకున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేసింది. ఎస్ఎఫ్ఐ నాయకులు ఎర్రం నవీన్ను అక్రమంగా అరెస్టు చేసి అర్ధరాత్రి వరకు ఏక్కడ ఉన్నాడో చెప్పకుండా, ఫోన్ లాక్కోని అర్ధరాత్రి హించించి రిమాండ్ చేయటం, విద్యార్థలపై నిర్బంధాన్ని ప్రయోగించటం, పోలీసు బలగాలతో యూనివర్సీటీని నిర్బంధించటం వంటి సంఘటనలకు నిరసనగా శాంతియుత కార్యక్రమాలకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే పోలీసులు అర్ధరాత్రి నుండి జిల్లాలలో ఎస్ఎఫ్ఐ నాయకులను 298 మందిని ఖమ్మం జిల్లాలో పలు మండల కేంద్రాలలో నాయకత్వాన్ని ముందస్తు అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య. మా పాలనలో నిర్బంధాలు ఉండవని అధికారంలో వచ్చిన వెంటనే ప్రగతి భవన్ కంచెలు తొలగించి ఇప్పుడు ఏకంగా ఇండ్లలోకి వెళ్ళి మరీ అరెస్టు చేయటాన్ని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటి ఖండిసస్తుంది. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇటువంటి చర్యలతో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాలను ఆపలేరు. ఈ అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థులు ఖండించాలని ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ కోరుతుందనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు జిల్లా నాయకులు వినోద్, వినయ్, మనోజ్, లోకేష్, వెంకటేష్, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేదు.

**వంద రోజుల్లో అమలు చేస్తామని. 15 నెలలు గడిచిపోయిన వాగ్దానాలు నెరవేర్చలేదు..**

**ప్రజలకు మాయమాటలు చెప్పి.**

**గ్యారంటీలు ఇచ్చి మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలి..**

**బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు సమర్పణ..**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 01,** తెలంగాణ రాష్ట్రంలో ఆనాడు పిసిసి ప్రెసిడెంట్ గా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఆనాడు సీఎల్పీ లీడర్ గా ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గ్యారంటీ కార్డుల మీద సంతకాలు పెట్టి.. ప్రజలకు పంచి వంద రోజుల్లో హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చి 15 నెలల గడుస్తున్నా హామీల అమలు చేయడంలో విఫలమయ్యారని. ప్రజల్ని మోసం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క పై కేసు నమోదు చేయాలని భద్రాచలం పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో దరఖాస్తు సమర్పించారు...




ఈ కార్యక్రమం లో నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, గుంజ ఏడుకొండలు, పార్టీ నాయకులు కాపుల సూరిబాబు, తాండ్ర ప్రసాద్, యువజన నాయకులు కీసరి యువరాజు, కొల్లిపాక శివ, సోషల్ మీడియా నాయకులు ఇమంది నాగేశ్వరరావు, రావూరి రవి కిరణ్, నాయకులు కావూరి సీతామహాలక్ష్మి, పూజల లక్ష్మీ, ఏలూరు ప్రియాంక తదితరులు ఉన్నారు

# గ్రూపు 1 ఉద్యోగం సాధించిన గోపిశెట్టి సుస్మితకు అభినందనల వెల్లువ..



**తల్లాడ ఏప్రిల్ 1 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:** గ్రూప్ 1 ఉద్యోగం సాధించిన గోపిశెట్టి సుస్మితాను పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు అభినందిస్తున్నారు. సుస్మిత ఇంటికెళ్లి ఆమెకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. తల్లాడ పట్టణానికి చెందిన సుస్మితకు మంచి ఉద్యోగం రావడం పట్ల వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె తల్లిదండ్రులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, విజయలక్ష్మికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపి, పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పట్టణానికి చెందిన నాయకులు రామ్ రెడ్డి, వేమీ శెట్టి నాగన్న, దుండేటి కేశవరెడ్డి, సరికొండ అప్పలరాజు, దగ్గుల నాగిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.90.50లక్షలు

- మంత్రి పొంగులేటి చొరవతో సుడా నుంచి నిధులు మంజూరు



**సి కె న్యూస్ ప్రతినిధి:**ఏదులాపురం మున్సిపాలిటీ: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో పాలేరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి సుడా నుంచి రూ. 90.50లక్షల విడుదల అయ్యాయి. ఈ విషయాన్ని సంబంధిత మున్సిపల్ అధికారులు ధృవీకరించారు. ప్రధానంగా వేసవి అధికంగా ఉండటంతో దానిని దృష్టిలో ఉంచుకుని తాగునీరు సమస్య తలెత్తకుండా వాటి పరిష్కారం కోసం రూ. 50లక్షలు, మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పడిన డివిజన్ల సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య మొక్కల ఏర్పాటుకు రూ. 15.50లక్షలు, అదేవిధంగా ప్రజల ఆరోగ్యాన్ని, భద్రతను దృష్టిలో ఉంచుకుని శానిటేషన్, ఎల్ఈడీ వీధిలైట్ల ఏర్పాటుకు రూ. 25లక్షల కేటాయింపు జరిగింది. ఇతర మున్సిపాలిటీలకు ధీటూగా ఏదులాపురం మున్సిపాలిటీని తీర్చిదిద్దేందుకు మంత్రి పొంగులేటి విశేష కృషి చేస్తున్నారని క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. నిధుల విడుదల పై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుందని ఆయన పేర్కొన్నారు.

## పొట్టపెంజర రాజారావు చిత్ర పటానికి నివాళులు అర్పించిన రెవెన్యూ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి

- రాజారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన లచ్చిరెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి:విశ్రాంత ఆర్డీఓ పొట్టపెంజర రాజారావు మృతి రెవిన్యూ శాఖతోపాటు రెవెన్యూ ఉద్యోగులకు తీరని లోటు అని తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ రాష్ట్ర డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు వి లచ్చిరెడ్డి అన్నారు మంగళవారం విశ్రాంత ఆర్డీఓ రాజారావు కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చారు ఈ సందర్భంగా రాజారావు చిత్రపటానికి లచ్చిరెడ్డి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజారావు ప్రభుత్వ ఉద్యోగిగా నిబద్ధతతో నిజాయితీగా ప్రభుత్వానికి ప్రజలకు సేవలు అందించాలని గుర్తు చేసుకున్నారు రెవెన్యూ పత్రిక నిర్వహించడంలో రాజారావు పాత్ర ఎంతో ఉందని ఆయన కృషి వల్లనే అనేకమైన వ్యాసాలు కథనాలు రాసుకున్నామని అని తెలిపారు ఆయన జీవితాంతం నిజాయితీతో క్రమశిక్షణగా ఆదర్శవంతమైన జీవితం జీవించారని లచ్చిరెడ్డి గుర్తుచేసుకున్నారు రెవిన్యూ వ్యవస్థకు మంచి పేరు తెచ్చిన రాజారావు కుటుంబ సభ్యులకు తాము అండగా ఉంటామని ఈ సందర్భంగా లచ్చిరెడ్డి తెలిపారు

**లచ్చిరెడ్డి కి గరికె ఉపేంద్ర రావు సన్మానం....**

మంగళవారం ఖమ్మం విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి బృందానికి గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ఆధ్వర్యంలో శాలువా బొకేతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పొట్ట పెంజర రాజారావు కుటుంబ సభ్యులను జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి తో కలిసి గరికె ఉపేంద్రరావు, రాష్ట్ర నాయకులు, పరామర్శించి వారికి ఓదార్పును కలిగించారు. అనంతరం లచ్చిరెడ్డి తో కలిసి గరికె ఉపేంద్ర రావు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గరికె ఉపేంద్రరావు, పాకా రమేష్, శ్రీనివాస్ శంకర్రావు, ప్రేమ్ కుమార్, పాల్ సింగ్, పాండు నాయక్, సలీముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వం

- సన్నబియ్యం పథకం ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి



సి కె న్యూస్ ప్రతినిధి:ఖమ్మం రూరల్ , ఏదులాపురం మున్సిపాలిటీ ,నేలకొండపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సన్న బియ్యం పథకం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి పెద్దతండా, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల, నేలకొండపల్లి మండలం మంగాపురం తండా గ్రామాల్లో జరిగిన సన్న బియ్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బియ్యం పంపిణీ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమాలను ఉ ద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ప్రతి పేదవాడు తృప్తిగా భోజనం చేయాలనే సద్దుదేశ్యంతో ఈ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. లబ్ధిదారులందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు నియోజకవర్గాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారని పేర్కొన్నారు.

## జగదాంబ సెంటర్ లో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి, (వెంకటేష్) ఏప్రిల్ 01,
ఇల్లెందు పట్టణంలోని జగదంబ సెంటర్ లో గల ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు షాపు వద్ద మంగళవారం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి చలివేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతూ ఉన్నందున ప్రజల దాహం తీర్చేందుకు ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయం అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ మండల, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, చందా భద్రం, సుబ్బారావు, దివ్వెల నాగేశ్వరరావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్, సత్యదర్, నాగరాజు, ఉపేందర్ నాథ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతోనే భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- ఖమ్మంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి
- ప్రజా ప్రభుత్వంలో భూ సమస్యలు లేని గ్రామాలే మా లక్ష్యం
- గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ బలోపేతం కోసమే 10,954 మంది జీపీఓల నియామకం
- మా ఆత్మగౌరవం కాపాడిన ప్రజా ప్రభుత్వానికి, జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి కి రుణపడి ఉంటాం
- జీపీఓల రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు




సి కె న్యూస్ ప్రతినిధి:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న భూ భారతి చట్టంతోనే భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి అసలైన మార్గమని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం ఖమ్మం లోని ఎన్ ఎస్ పీ గెస్ట్ హౌస్ లో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు సారథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... భూ భారతి చట్టం సమర్థవంతంగా నిర్వహించుకోవడానికి ప్రజా ప్రభుత్వం 10,954 గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పూర్తిస్థాయిలో రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ముందడుగు వేస్తోందని లచ్చిరెడ్డి అన్నారు. ప్రధానంగా భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో పాటు భూ భారతి చట్టం-2025తో రెవెన్యూ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందని లచ్చిరెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతులకు క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు సేవలందించేందుకు 10,954 మంది గ్రామ పాలన అధికారుల పోస్టులను మంజూరు చేశారని తెలిపారు. పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలను మళ్లీ మాతృసంస్థలోకి తీసుకురావడానికి సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పూర్ వీఆర్వోలు, వీఆర్ ఏ ల కుటుంబాలలో వెలుగులు నింపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల ఏర్పాటు, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టంతో పునరుద్ధరించుకున్నామని లచ్చిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యం అయిన రెవెన్యూ శాఖను బలోపేతం చేసినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డికి, రెవెన్యూ మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి లచ్చిరెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గతంలో జీఓ నం.317తో రాష్ట్రంలో ఉద్యోగులను చిన్నాభిన్నం చేసిన నేపథ్యంలో ఉద్యోగులుగా ఉన్న భార్యాభర్తలకు సైతం చెట్టుకొక్కరికి పుట్టకొక్కరికి పోస్టింగ్ లు ఇచ్చారు. జేఏసీ ఉద్యమ ఫలితంగా స్పౌజ్, మెడికల్, తదితర కోణాలలో ప్రభుత్వం బదిలీలను చేసిందన్నారు. రాష్ట్రంలో కొత్త డివిజన్లు, కొత్త మండలాలలో పోస్టుల మంజూరు, జూనియర్ అసిస్టెంట్ల నుంచి డిప్యూటీ కలెక్టర్లు వరకు పదోన్నతులు సాధించడం, తహశీల్దార్లు, ఆర్డీఓలు, జేసీలు గతంలో కోల్పోయిన అధికారాలను భూభారతి చట్టం-2025తో పునరుద్ధరణ, పూర్వ వీఆర్ఏలు వేరువేరు జిల్లాలకు బదిలీ అయిన వారిని తిరిగి వారి సొంత జిల్లాకు తీసుకురావడం తెలంగాణ రాష్ట్ర అండతో రాష్ట్ర ఉద్యోగ జేఏసీ ఉద్యోగులకు అండగా నిలిచిందని అన్నారు. 10 ఏళ్ల తర్వాత 330 మందిని అధికారికంగా అవుట్‌సోర్సింగ్ టైపిస్ట్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్లుగా నియాకం చేయడం, 670 మంది ఫీల్డ్ అండ్ టెక్నికల్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రైవేట్ యాజమాన్యం నుండి ప్రభుత్వ కార్పొరేషన్‌కు బదిలీ చేయడం ప్రస్తుత ప్రజాప్రభుత్వం ఉద్యోగులకు మేలు చేసేలా ప్రభుత్వ పెద్దలతో ఒప్పించామని లచ్చిరెడ్డి తెలిపారు.

గ్రామ పాలన ఆఫీసర్స్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్ర రావు మాట్లాడుతూ.. గత చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా వీఆర్వోలు, వీఆర్ఏ లను అన్యాయంగా అర్ధరాత్రి లాటరీ పద్ధతిలో వివిధ శాఖలకు బదిపలీ చేసి ఆత్మాభిమానం దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. లచ్చిరెడ్డి సారథ్యంలో వీఆర్వోలకు పూర్వవైభవం సాధించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు డీఎస్ వెంకన్న, మంగీలాల్, సర్వే విభాగం ఉద్యోగుల సంఘం నాయకులు బుచ్చయ్య, టిజిటీఏ ఖమ్మం, భద్రాద్రి జిల్లా కన్వీనర్ కోట రవికుమార్, టీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పాక, రాష్ట్ర సెక్రటరీ జనరల్ పూల్ సింగ్ చౌహాన్, టీజీటీఏ కోశాధికారి శ్రీనివాస్ శంకర్రావు, టిజిటీఏ రాష్ట్ర బాధ్యులు ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది రోజే తల్లిదండ్రులకు చేదు అనుభవం






- పండగ రోజు బిడ్డలని చూసుకోవడానికి వచ్చిన తల్లిదండ్రుల కంట నీరు.
- జైల్లో ములాఖత్ కన్నా అధ్వానంగా ఇక్కడ పరిస్థితి.
- నాలుగు గంటలు ఎండలోనే తల్లిదండ్రులు నిలుచున్న కనికరించని ప్రిన్సిపాల్.
- ప్రిన్సిపాల్ టీచర్లు మాత్రం ఉగాది సంబరాలు బాగానే జరుపుకున్నారు.
- మీడియాపై దురుసుగా మాట్లాడుతున్న ప్రిన్సిపాల్
- ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రుల విజ్ఞప్తి
- మా కళ్ళ ముందే మూడున్నరకి భోజనం పెడుతున్నారు
- తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఏం జరుగుతుంది

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఏప్రిల్ 01,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉగాది రోజు తల్లిదండ్రులకు చేదు అనుభవం మిగిల్చింది. ఉగాది పండుగ రోజు బిడ్డలని కలుసుకోవాలని తల్లిదండ్రులు జిల్లాలు దాటి వస్తే కనీసం కనికరించని హాస్టల్ ప్రిన్సిపాల్ సిబ్బంది. ఎగ్జామ్స్ ఉన్నాయి అంటూ ఉగాది పండగ మాత్రం టీచర్లు వారి నివాసాలలో ఘనంగానే జరుపుకున్నారు. ఉగాది పండగ తెల్లారితే రంజాన్ పండుగ ఉండడంతో ఉగాది పచ్చడి తినిపించడం కొరకు బిడ్డలను చూసుకోవాలని తల్లిదండ్రులు ఎంతో ఆశతో అక్కడికి వచ్చారు కానీ వారికి చూసుకునే అవకాశం ఆ ప్రిన్సిపాల్ కల్పించకపోవడం తో వారికి ఉగాది పండగ చేదు జ్ఞాపకంగా మిగిలిపోయింది. పాల్వంచ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో అవినీతి ఆరోపణలు ప్రిన్సిపాల్ పై వస్తున్నప్పటికీ ఆమెనే కొనసాగించడం వెనుక ఆంతర్యమేమిటో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఇటువంటి సంఘటనలు మీడియా దృష్టికి వచ్చినప్పుడు పిల్లలపై కక్షపూరితమైన మాటలతో వారిని వేధిస్తున్నారని మీ తల్లిదండ్రులు మా ప్రాణాలకు మిమ్ములను వదిలేసి వెళ్లారని అసభ్యంగా పిల్లలని వేధిస్తున్న టీచర్లు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకుపోవడం వెనుక ఉన్నతాధికారులు హస్తముందని గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉగాది రోజు భోజనాలు కూడా వారికి ఆలస్యంగానే పెట్టారని బయట నుండి తల్లిదండ్రులు ఎంతో రోదిస్తున్న కనికరించకుండా ఎండలోనే నాలుగు గంటలు నిలుచున్న పరిస్థితి ఉగాది రోజు జరిగిన సంఘటన. హాస్టల్లో విద్యార్థినుల అన్నయ్యలు వస్తే మగవారిని అనుమతించాను అంటున్న ప్రిన్సిపాల్ వాళ్ళ అబ్బాయిని మాత్రం లోపడే ఉంచుతున్నారు మరి అక్కడ ఏం జరుగుతుందో తెలియాల్సిన అవసరం తెలుసుకోవాల్సిన అవసరం ఉన్నతాధికారుల కు ఉన్నది. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం ప్రిన్సిపాల్ కి వత్తాసు పలుకుతుండడంతో ప్రిన్సిపాల్ ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది ఇలాగే కొనసాగితే విద్యార్థులు భయపడి హాస్టల్లో పాఠశాలలు వదిలేసి ఇంటికి వెళ్లిపోయే పరిస్థితి కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి చదువుల కొరకు ఎంతో వెచ్చిస్తున్న ఇటువంటి ప్రిన్సిపాల్ లతో ప్రభుత్వానికి సాంఘిక సంక్షేమ శాఖకు మాయనీ మచ్చగా ఈ సంఘటనలు మిగిలిపోతాయని పలువురు వపోతున్నారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తే ఈ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగే అక్రమాలు అవినీతి వెలుగులోకి వస్తాయి.

## ఆత్మకూరు ఎం ఏకగ్రీవంగా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ఎన్నిక

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్

పద్మశాలి ముద్దుబిడ్డ తౌర్ర విష్ణు గారు ఏకగ్రీవంగా ఎన్నిక

ఆత్మకూరు సంఘం సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా పద్మశాలి సంఘం అధ్యక్షులుగా ప్రముఖ పరిశ్రమకవేత్త పద్మశాలి ముద్దుబిడ్డ తౌర్ర విష్ణు గారిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు రచ్చ గోవర్ధన్ సుల్తాన్ పురుషోత్తం మాజీ అధ్యక్షులు యాదగిరి గారు మండల అధ్యక్షుడు ఎలందల మహేష్ ఆత్మకూరు పద్మశాలి సంఘం సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది



## సన్న బియ్యం పేదప్రజలకు వరం.

- రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల.
- పాండురంగాపురంలో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించిన కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 01,సన్న బియ్యం పంపిణి పేదప్రజలకు ఒక వరం అని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

మంగళవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం లో తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణిలి పథకాన్ని కొత్వాల ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల ఆరు గ్యారంటీలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం చౌక దుకాణాలలో గతంలో పంపిణి చేస్తున్న దొడ్డు బియ్యం బదులుగా సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్ధానాలను ఒక్కోటిగా నెరవేరుస్తున్నదని కొత్వాలలి అన్నారు. త్వరలోనే కొత్త రేషన్ కార్డుల పంపిణిలి చేయడానికి కసరత్తు జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల శ్రేయస్సుకై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి వున్నదని అన్నారు. రాష్ట్ర ప్రజలు సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగంలి చేసుకోవాలని కొత్వాల కోరారు.

ఈ కార్యక్రమంలో సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ సుంకర శ్రీనివాసులు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నళిని, మాజీ జడ్పీటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, సొసైటీ మాజీ డైరెక్టర్ ఆడెపు చిన్న వెంకట్రామయ్య, మాజీ సర్పంచ్ అజ్మీరా జగదీష్, కాంగ్రెస్ నాయకులు ఆచార్యులు, పైడిపల్లి మహేష్, వెంకటేశ్వర్లు, సామా వెంకట్ రెడ్డి, మల్లం వెంకన్న, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఇస్లావత్ లాలు, ఉండేటి శాంతివర్ధన్, షేక్ షఫి, పాకలపాటి రోశయ్య చౌదరి, వాంకుడోత్ చిన్న వీరు, బానోత్ సక్రు, గుగులోత్ భద్రి, బానోత్ లీల, జక్కుల యలమంచమ్మాలి, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సొంతింటి కల నెరవేర్చండి.

- కోర్ట్ రోడ్డు, త్రిమాత టెంపుల్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరించండి.
- 17 కమ్యూనిటీహాళ్ళ నిర్మాణానికి స్థలాలు కేటాయించాలి.
- వీకే ఉపరితల గని సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టేందుకు చర్యలు చేపట్టాలి.
- కొత్తగూడెం ఎమ్మెల్యే, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని.
- సింగరేణి ప్రధాన కార్యాలయంలో సంస్థ సిఎండి బలరాంతో భేటీ ఐన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 01,**కొత్తగూడెంలో సంస్థ అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్న కార్మికుల సొంతింటి కల నెరవేర్చేవిదంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా సంస్థకు సేవ చేసి పదవి విరమణ పొందిన కార్మికులు నివసిస్తున్న క్వార్టర్లను పూర్తిస్థాయిలో కేటాయించి గృహవసతి కల్పించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంను కోరారు. సంస్థ ప్రధాల కార్యాలయంలో మంగళవారం సిఎండితో సమావేశమై కార్మికులు, మాజీ కార్మిక కుటుంబాలు, కోల్ బెల్ట్ ప్రాంతాల సంబందించిన పలు అంశాలను అయన దృష్టికి తీసుకెళ్లారు. తన ప్రతిపాదనలను లేఖల రూపంలో అధికారికి అందించారు. మూడుగంటలపాటు సుదీర్ఘంగా చర్చించిన అనంతరం కూనంనేని మాట్లాడుతూ సంస్థలో పనిచేసి పదవి విరమణ పొందిన కార్మికులకు నిలువ నీడలేని పరిస్థితులు నెలకొంటున్నాయని, కార్మికులకు సొంతింటి పథకాన్ని అమలు చేస్తామని గతంలో ఐటీయూసీతో జరిగిన ఒప్పందాన్ని సిఎండి చేశామన్నారు. కార్మికులు పదవి విరమణ పొందిన అనంతరం వారు నివసిస్తున్న క్వార్టర్లను వారికి కేటాయించి యాజమాన్య హక్కు కల్పించాలని కోరామని తెలిపారు. పోస్టాఫీసు సెంటర్ నుంచి హేమచంద్రాపురం ఉన్న రోడ్డు బొగ్గు లారీల రాకపోకల వాళ్ళ పూర్తిగా శిధిలమైందని, తరచు ప్రమాదాలు చోటుచుకుంటున్నందున ఈ రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించి, డివైడర్లోపాటు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలనీ అదేవిధంగా బస్టాండు సెంటర్ నుంచి త్రిమాత టెంపుల్ వరకు ఉన్న రోడ్డును కూడా విస్తరించి డివైడర్లు ఏర్పాటు చేసే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. కొత్తగూడెం ప్రాంతంలో 17 కమ్యూనిటీ హాళు నిర్మించేందుకు ప్రతిపాదించామని అందుకు కావాల్సిన స్థలాలని యాజమాన్యం కేటాయించాలని, కొత్తగూడెం, రామవరం ప్రాంతాల్లో వున్నా కమ్యూనిటీ హాళ్లను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలనీ కోరామన్నారు. ఎంజి రోడ్డులోని సంస్థకు చెందిన షాపింగ్ కాంప్లెక్సును ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలనీ, ఇక్కడి ప్రజల అవసరాల దృష్ట్యా సంస్థ ఆధ్వర్యంలో మల్టిప్లెక్సు నిర్మాణం చేపట్టాలని కోరామన్నారు. త్వరలో ప్రారంభం కానున్న వికె ఉపరితల గని నిర్వహణను సంగరేణి యాజమాన్యమే చేపట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని, ప్రేవేటు సంస్థలకు అప్పగిస్తే అడ్డుకుంటామని సిఏండికి తెలిపామన్నారు. తమ ప్రతిపాదనలపై సిఏండి సానుకూలంగా స్పందించారని, త్వరలో వీటి అమలుకు యాజమాన్యం చర్యలు చేపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రాజ్ కుమార్, నాయకులు కె సారయ్య, వట్టికొండ మల్లికార్జున్ రావు, ఎస్ వి రమణమూర్తి, సందెబోయిన శ్రీనివాస్, సింగరేణి డైరెక్టర్ (పా) వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్లు రాధాకృష్ణ, రాజేశ్వర్ రావు, సూర్యనారాయణ తదితరులు వున్నారు.

# సంక్షేమ పథకాల్లో 'సన్నబియ్యం'కీలకం.



- ప్రభుత్వ ప్రతిష్టను పెంచనున్న సన్నబియ్యం పథకం.
- అవినీతి, అక్రమాలకు తావులేకుండా పథకం కొనసాగించాలి.
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- 'సన్న బియ్యం పంపిణీ'పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 01,**కొత్తగూడెం/చుంచుపల్లి/సుజాతనగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల్లో సన్న బియ్యం పంపిణి పథకం కీలకంగా మారనుందని, పేద కుటుంబాల ఆకలితీర్చే ఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సాహసమేనని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని 28వ వార్డు రామాటాకీస్ ఏరియా, చుంచుపల్లి మండలంలోని రాంనగర్, సుజాతనగర్లో రేషన్ షాపుల్లో సన్నబియ్యం పథకాన్ని కూనంనేని ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల సన్న బియ్యం పథకం అమలు ప్రకటనకు పరిమితమైందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఇతర రాష్ట్రాలకు ఈ పథకం ఆదర్శమని అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, పోషకాహార భద్రతకు ఈ పథకం దోహదపడుతుందని, ఈ పంపిణీ కార్యక్రమాన్ని పేదవర్గాల సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నాను. పథకాన్ని ఎలాంటి అవినీతి, అక్రమాలకూ తావులేకుండా పకడ్బందీగా కొనసాగించాలని, సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని సూచించారు. పేదల బియ్యం పక్కదారి పడితే ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ నాగసీతారాములు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి రుక్మిణీదేవి, సివిల్ సప్లైస్ డిఏం త్రినాధ్, సీల్దార్లు పుల్లయ్య, కృష్ణ, శిరీష, డిటి మహేష్, స్థానికులు వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, భాగం మహేశ్వర్ రావు, జక్కుల రాములు, కొమారి హన్మంతరావు, కంచర్ల జమలయ్య, మునిగడప వెంకటేశ్వర్లు, నేరెళ్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణ చారి, సుధాకర్, దుర్గ, యాలాద్రి, యాకుబ్, యాసిన్, వేణు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలో పర్యటించిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్.

**ముందుగా ముఖ్య అతిథులు మరియు విశిష్ట అతిధులకు జిఎం పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 01,**అనంతరం సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్ వి సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) డైరెక్టర్ (పా) కొప్పుల వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలో నూతనంగా అనుమతులు వచ్చిన వి.కే ఓసి ప్రాజెక్ట్ స్థితిగతులు గురించి సంబంధిత అధికారుల తో జికే ఓసి నందు సమీక్షించి త్వరితగతిన వీకేఓసి బొగ్గు ఉత్పత్తి ని ప్రారంభించాలని ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం చైర్మన్ ప్రోద్బలం మరియు సహకారం అనుమతులు మంజూరు కావడం అయిందని తెలియజేశారు. అనంతరం గత ఆర్థిక సంవత్సరం 2024-25 నకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 143 లక్షల టన్నులు (వీకేఓసి కు నిర్దేశించిన లక్ష్యాన్ని మినహాయింపు చేసి) గాను 144.18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని 100.5% తో సాధించడం జరిగింది ఈ ఉత్పత్తి సాధనలో ప్రధాన పాత్ర పోషించిన జే.వి.ఆర్ ఓసి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులకు గాను 114.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని నేటి వరకు రక్షణతో సాధించి సింగరేణి సంస్థ కు పెద్దన్న పాత్ర పోషిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఇలాగే రానున్న ఆర్థిక సంవత్సరాల లో కూడా ప్రధాన పాత్ర పోషిస్తూ సింగరేణి అభివృద్ధిలో ముందు వరుసలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. అలాగే చైర్మన్ గారు మాట్లాడుతూ ఈ అధిక ఉత్పత్తి సాధించుటలో భాగస్వాములైనటువంటి సత్తుపల్లి లోని జేవిఆర్ఓసి మరియు కిష్టారం ఓసి ఉద్యోగులను, అధికారులను అలాగే ఉత్పత్తి అయిన బొగ్గును రవాణా చేసిన జెవిఆర్ సిహెచ్ పి వారిని మరియు యూనియన్ ప్రతినిధులను ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ ఉత్పత్తి లక్ష్యాన్ని సాధనలో ముందుండి నడిపించిన ఏరియా జిఎం ఎం.షాలేం రాజుకి మరియు ఏరియా ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులకు అలాగే ప్రతి విషయాన్ని ప్రజలందరికీ చేరవేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అలాగే ఈ ఆర్థిక సంవత్సరంలో కొత్తగూడెం ఏరియా బొగ్గు ఉత్పత్తిలో నెలకొల్పిన రికార్డులను చైర్మన్ ప్రస్తావించారు.

- కొత్తగూడెం ఏరియా నందు బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైనప్పటి నుండి ఈ ఆర్థిక సంవత్సరంలోనే 114.18 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసింది.
- జేవిఆర్ ఓసీ-2 ఈ ఆర్థిక సంవత్సరంలో 114.58లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసింది.
- కిష్టారం ఓసీ ఈ ఆర్థిక సంవత్సరంలో 28.00లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసింది.
- కొత్తగూడెం ఏరియా నందు ఉత్పత్తి అయిన బొగ్గు రవాణా ప్రారంభమైనప్పటి నుండి ఈ ఆర్థిక సంవత్సరంలోనే 162.39 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది.
- రైలు మార్గం ద్వారా కొత్తగూడెం ఏరియా ఈ ఆర్థిక సంవత్సరంలోనే 145.16 లక్షల టన్నులు బొగ్గు రవాణా చేసింది.
- ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఒక్క రోజుకు గాను అత్యధిక బొగ్గు రవాణా 80,931 టన్నులు బొగ్గు రవాణా చేసింది.
- ఈ ఆర్థిక సంవత్సరంలోనే ఒక్క రోజుకు గాను అత్యధిక బొగ్గు రవాణా 17 రేకుల బొగ్గు రవాణా చేసింది.
- ఈ ఆర్థిక సంవత్సరంలోనే మార్చి నెల గాను అత్యధికంగా 249 (జే వి ఆర్ సి హెచ్ పి నుండి) రేకులు బొగ్గు రవాణా చేయడం జరిగింది.
- ఈ ఆర్థిక సంవత్సరంలోనే రైలు మార్గం ద్వారా అత్యధిక రేకులు 3621(జేవిఆర్ సిహెచ్ పి నుండి 2674 మరియు ఆర్.సి.హెచ్.పి నుండి 947) రవాణా చేయడం జరిగింది.

అలాగే సింగరేణిలో పనిచేస్తున్న ఉద్యోగులు అందరూ తమ కేటాయించిన విధులను తప్పనిసరిగా ఎనిమిది గంటల సమయంలో నిర్వర్తించాలని, భారీ యంత్రాల వినియోగ సమయాన్ని పెంచాలని సూచించారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా విధులకు హాజరవుతూ నిర్దేశిత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని, అలాగే గనులలో వివిధ కేటగిరీలలో పనిచేస్తున్న ఉద్యోగులతో చైర్మన్ గారు మాట్లాడినారు.

కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం షాలేం రాజు, జిఎం (సివిల్) టి. సూర్య నారాయణ, జిఎం (సేఫ్టీ) చింతల శ్రీనివాస్, జిఎం (పీపీ) సాయిబాబా, జిఎం (ఎన్విరాన్మెంట్) సైదులు, జిఎం (ఎస్టేట్స్) రాధాకృష్ణ, జిఎం (సిహెచ్ పి) తిరుమల రావు, ఇంచార్జ్ సర్వే రాఘవేందర్ రావు మరియు కార్పొరేట్ నుండి విచ్చేసిన వివిధ విభాగాల అధికారులు కొత్తగూడెం ఏరియా జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి శివకేశవరావు, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జికే ఓసి ఎం. రమేష్, గుర్తింపు మరియు ప్రాతినిధ్య సంఘం సభ్యులతో పాటు మరియు కొత్తగూడెం ఏరియాలోని వివిధ విభాగాల అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఏప్రిల్ 14 వరకు రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల గడువు పొడిగింపు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- రాజీవ్ యువ వికాసం పథకంపై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -01:**రాజీవ్ యువ వికాసం పథకం క్రింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ యువకులకు సంబంధిత కార్పొరేషన్ల ద్వారా 100 శాతం సబ్సిడీ పై 50 వేల యూనిట్, 90 శాతం సబ్సిడీ పై లక్ష రూపాయల యూనిట్, 80 శాతం సబ్సిడీతో 2 లక్షల రూపాయల యూనిట్, 70 శాతం సబ్సిడీతో 4 లక్షల వరకు యూనిట్ లను యువకులు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వ సహకారం అందిస్తుందని అన్నారు.

చిన్న నీటి పారుదల రంగంలో యూనిట్ ఏర్పాటు చేసుకునే వారికి 100 శాతం సబ్సిడీ, దుర్బల సమూహాలకు లక్ష రూపాయల వరకు 90 శాతం సబ్సిడీ ప్రత్యేకంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకం పొందేందుకు గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఉండాలని, తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తుదారుని పేరు లేని పక్షంలో మాత్రమే ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయస్సు 21 నుంచి 55 మధ్యలో ఉండాలని, వ్యవసాయ అనుబంధ రంగాల యూనిట్ల ఏర్పాటుదారులకు 60 సంవత్సరాల వరకు సడలింపు ఇవ్వడం జరిగిందని తెలిపారు. 5 సంవత్సరాలకు కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే ఉపాధి పథకం మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

ఆసక్తి గల అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణపత్రం, కుల ధృవీకరణ, రవాణా రంగ పథకాలకు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాలకు పట్టాదారు పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికేట్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, దుర్బల సమూహ ధ్రువీకరణ మండల శాఖ కమిటీ ద్వారా జారీ చేసిన పత్రంతో పాటు ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేయాలని అన్నారు.

లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి...

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్




**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, ఏప్రిల్ -01:**అర్హులైన యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.మంగళవారం మధిర మండలం దెందుకూరు గ్రామంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల ప్రక్రియను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత దరఖాస్తు దారులతో అదనపు కలెక్టర్ ఇంటారాక్ట్ అవుతూ, రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు ప్రభుత్వం ఏప్రిల్ 14 వరకు పెంచిందని, అర్హులైన నిరుద్యోగ యువత పూర్తిస్థాయిలో దరఖాస్తు చేసుకొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నిరుద్యోగ యువతపై పెద్ద మొత్తంలో ప్రభుత్వం నిధులు ఖర్చు చేస్తూ రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. తెల్ల రేషన్ కార్డులో దరఖాస్తు దారుని పేరు లేని పక్షంలో గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయ పరిమితి లక్షా 50 వేల రూపాయల లోపు, పట్టణ ప్రాంతాలలో రెండు లక్షల రూపాయల లోపు ఆదాయ సర్టిఫికెట్ సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులను ఎంపిక చేసిన తర్వాత వారికి మంజూరు పత్రాలు జారీ చేయడంతో పాటు యూనిట్ గ్రౌండింగ్, వ్యాపార నిర్వహణలో పాటించాల్సిన సూత్రాలపై శిక్షణ కూడా అందిస్తామని, ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట ఎస్సి కార్పొరేషన్ ఇంచార్జ్ ఇడి నవీన్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'సూపర్‌స్టార్ స్క్వేర్' కమింగ్ సూన్..!

కోలీవుడ్ సూపర్ స్టార్ రజనీకాంత్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్న విషయం తెల్సిందే. ఇటీవలే లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' సినిమాను రజనీకాంత్ పూర్తి చేసిన విషయం తెల్సిందే. భారీ అంచనాల నడుమ రూపొందిన కూలీ సినిమాను ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. కూలీ సినిమాలో రజనీకాంత్ మాత్రమే కాకుండా టాలీవుడ్ కింగ్ నాగార్జున, కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర, మలయాళ స్టార్ నటుడు సౌబిన్ షాహిర్ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కూలీ సినిమా స్టార్ కాస్టింగ్ భారీగా ఉండటంతో అంచనాలు అదే స్థాయిలో ఉన్నాయి. కూలీ సినిమాకు ఏమాత్రం తగ్గకుండా రజనీకాంత్ తదుపరి సినిమా 'జైలర్ 2' ఉండబోతుంది.నెల్సన్ దిలీప్ దర్శకత్వంలో రూపొందిన జైలర్ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. రజనీకాంత్ కెరీర్ ఖతం అనుకుంటున్న సమయంలో వచ్చిన జైలర్ సినిమా అత్యధిక వసూళ్లు నమోదు చేసి రికార్డ్ ని నమోదు చేసిన విషయం తెల్సిందే. రజనీకాంత్‌కి జైలర్ సినిమా కచ్చితంగా మరో అయిదు సంవత్సరాల వరకు వరుస సినిమాలు చేసే విధంగా బూస్ట్‌ను ఇచ్చింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. జైలర్ సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఆ సినిమాకు సీక్వెల్‌ను చేయాలని నెల్సన్ దిలీప్ అప్పుడే నిర్ణయించుకున్నాడు. దాదాపు ఏడాది పాటు వర్క్ చేసి చివరకు సినిమా స్క్రిప్ట్‌ను రెడీ చేశాడు. ఇటీవలే సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయింది.రజనీకాంత్ జైలర్ సినిమాలో మరో సూపర్ స్టార్ నటించే అవకాశాలు ఉన్నాయి. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ జైలర్ 2 లో నటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోహన్ లాల్ హీరోగా నటించిన ఎల్ 2 సినిమా రేపు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ నేపథ్యంలో మీడియా సమావేశంలో మోహన్ లాల్ పాల్గొన్నారు. ఆ సమయంలోనే తాను ఎల్ 2 సినిమాతో బిజీగా ఉన్న సమయంలో కోలీవుడ్ నుంచి చాలా సినిమాలు వచ్చాయి. వాటికి నేను ఒప్పుకోలేక పోయాను. ఎల్ 2 సినిమాను ముగించిన నేపథ్యంలో త్వరలోనే తమిళ్ సినిమాల్లో నటిస్తాను అన్నాడు. అంతే కాకుండా జైలర్ 2 సినిమా కోసం తనను సంప్రదించారని కూడా మోహన్ లాల్ చెప్పుకొచ్చాడు.జైలర్ 2 మేకర్స్ పిలిస్తే తప్పకుండా ఆ సినిమాలో నటించేందుకు సిద్ధం అంటూ మోహన్ లాల్ ఓపెన్‌గా ప్రకటించాడు. దాంతో నెల్సన్ దిలీప్ కచ్చితంగా మోహన్ లాల్‌ను సంప్రదించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. సూపర్ స్టార్ రజనీకాంత్ సినిమాలో మరో సూపర్ స్టార్ మోహన్ లాల్ నటిస్తే ఏ రేంజ్‌లో క్రేజ్ ఉంటుందో, ఏ స్థాయిలో సినిమాకు బజ్ క్రియేట్ అవుతుందో ఊహకు సైతం అందడం లేదు.ఇలాంటి ఒక క్రేజీ ప్రాజెక్ట్‌ను నెల్సన్ దిలీప్ ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తే కచ్చితంగా ఆయన జన్మ ధన్యం అంటూ సినీ ప్రేమికులు అంటున్నారు. ఈ సూపర్ స్టార్ స్క్వేర్ సినిమా ఎప్పుడు వస్తుందా అంటూ అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జైలర్‌లో రజనీకాంత్‌తో పాటు కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ నటించిన విషయం తెల్సిందే. కనుక సూపర్ స్టార్ స్క్వేర్ రిపీట్ అయితే జైలర్ 2 కూడా సెన్సేషనల్ విజయాన్ని సొంతం చేసుకోవడం ఖాయం.





కేవలం దుస్తులు మాత్రమే కాదు, సోనమ్ గ్రేస్ యొక్క ప్రకటన



శ్రమలేని గాంభీర్యం: మేఘా శుక్లా అందం మరియు విశ్వాసాన్ని బంధించింది

## ఆరెంజ్ లానే ఆ సినిమా క్లిక్ అవుతుందా..?




ఈమధ్య స్టార్ సినిమాల రీ రిలీజ్ హంగామా ఫ్యాన్స్ ని ఫుల్ ఖుషి చేస్తుంది. ముఖ్యంగా ఒకప్పుడు సూపర్ హిట్టైన సినిమా రీ రిలీజ్ అంటే ఒక రేంజ్ క్రేజ్ ఉండేది కానీ ఈమధ్య ఫ్యాన్స్ అప్పుడు ఫ్లాపైన సినిమా రీ రిలీజ్ ని కూడా సూపర్ గా ఎంజాయ్ చేస్తున్నారు. అదేంటి ఒకే సినిమా స్ట్రైట్ రిలీజ్ చేస్తే ఫ్లాప్ రీ రిలీజ్ టైం లో హిట్టు అదెలా అంటే.. అప్పుడు సినిమాను అర్థం చేసుకోలేని ఫ్యాన్స్ అర్రె మనం ఒక మంచి క్లాసిక్ సినిమాను ఫ్లాప్ చేశామన్న ఆలోచన వస్తుంది. దాని వల్ల రీ రిలీజ్ టైం లో అలాంటి సినిమాలకు సూపర్ క్రేజ్ ఏర్పడుతుంది. అలా వచ్చి రీ రిలీజ్ టైంలో రికార్డ్ అందుకున్న సినిమాల లిస్ట్ లో అరెంజ్ ఉంది. రామ్ చరణ్ బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో వచ్చిన ఆరెంజ్ సినిమా అప్పుడు అంచనాలను అందుకోలేదు. అప్పుడు సినిమాను కాదన్న ఆడియన్స్ అండ్ ఫ్యాన్స్ ఇప్పుడు ఆహా ఓహో అనేస్తున్నారు. సినిమా అప్పుడు జనాలకు ఎందుకు ఎక్కలేదు ఇప్పుడు ఎందుకు నచ్చుతుంది అన్నది చెప్పడం కష్టమే. కానీ ఆరెంజ్ రీ రిలీజ్ హిట్ తో ఇలా అంచనాలతో వచ్చి ఫ్లాపైన సినిమాలు రిలీజ్ చేసే ప్లాన్ చేస్తున్నారు.

అది కూడా హిట్ అయ్యే కంటెంట్ ఉండి ఆడియన్స్ ఆదరణకు నోచుకోని సినిమాలు కొన్ని ఉన్నాయి. ఈ క్రమంలో ఏప్రిల్ 8 అల్లు అర్జున్ బర్త్ డే కానుకగా ఆర్య 2 ని రీ రిలీజ్ చేయబోతున్నారట. ఆర్య తో సూపర్ హిట్ కాంబోగా ఏర్పడ్డ సుక్కు, అల్లు అర్జున్ చేసిన రెండో ప్రయత్నం అది. ఐతే ఆ సినిమా కమర్షియల్ లెక్కలు ఎలా ఉన్నా కొంతమంది ఆడియన్స్ కి నచ్చింది. ఐతే రీ రిలీజ్ లో సినిమా తప్పకుండా నెక్స్ట్ లెవెల్ క్రేజ్ తెచ్చుకుంటుందని అంచనా వేస్తున్నారు.

ఆర్య 2 ఒక మంచి లవ్ స్టోరీ.. ఫ్రెండ్ కోసం ప్రేమను త్యాగం చేసే హీరో కథ. సుకుమార్ మార్క్ స్క్రీన్ ప్లే మ్యాజిక్ ఉంటుంది. ఐతే సినిమా ఆర్య రేంజ్ హిట్ కాలేదు. అఫ్కోర్స్ దేవి పాటలు నెక్స్ట్ లెవెల్ అనిపించినా ఎందుకో సెన్సేషన్ అవ్వలేదు. అందుకే రీ రిలీజ్ తో ఆర్య 2 సక్సెస్ చేయాలని చూస్తున్నారు. అల్లు ఫ్యాన్స్ కూడా ఆర్య 2 రీ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నారు. సో ఆరెంజ్ తర్వాత ఆర్య 2 రీ రిలీజ్ తో రికార్డులు కొడుతుందేమో చూడాలి.